కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల
గురువారం 10, ఆగస్టు 2023 16 పేజీలు

## రెండు పడకల గదుల గృహ నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలి



16వ పేజీలో...

# నాణ్యతకు నీళ్లు





**ఇష్టారాజ్యంగా ఆరోగ్య ఉపకేంద్రం పనులు**
**పర్యవేక్షించని అధికారులు**
**పంచాయతీ బావి నుంచి కాంట్రాక్టర్ నీళ్ల చౌర్యం**
**చోద్యం చూస్తున్న పంచాయతీ అధికారులు**
**రూ.24 లక్షల నిధులు కాంట్రాక్టర్ పాలు**

**కోనరావుపేట,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలకు మెరుగైనా వైద్య సేవలందించేందుకు ఆరోగ్య ఉప కేంద్రాలకు నిధులు మంజూరు చేసినప్పటికి, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో నాణ్యతలేని నిర్మాణాలు చేపడతున్నారు. కాలకాలం మన్నిక ఉండాల్సిన ఆరోగ్య ఉప కేంద్రం భవన నిర్మాణంలో కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించలేదు.ప్రభుత్వ లక్ష్యం కాంట్రాక్టర్‌ల నిర్లక్ష్యానికి నీరుగారిపోతుంది. కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం నిర్మాణం పనులు సాగుతున్నాయి. కాగా నిర్మాణం పనుల్లో మాత్రం కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా చేపడుతున్నాడు.

16లో...



### ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రిలో

# వైద్య సేవలు

- ఆర్ఓ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలి
- ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య చికిత్సలు అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఉన్న జిల్లా ఆసుపత్రి, మాతా, శిశు ఆరోగ్య కేంద్రానన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

2లో..

## గృహలక్ష్మీ దరఖాస్తుదారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

- ఆగస్టు 15లోపు బీసీ కులవృత్తుల చేయూత చెక్కుల పంపిణీ
- బీసీ సంక్షేమం, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమాలకర్

2 లో..



**కరీంనగర్ ప్రభాతవార్త:** ఇప్పటికే నిరుపేదలకు ఉచితంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి ఇస్తున్న కెసిఆర్, సొంత స్థలం ఉండి, ఇల్లు నిర్మించుకోవాలనుకునే వారికి గృహలక్ష్మి పథకం కింద రూ.3లక్షల ఆర్థిక సహాయం అందించనున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గృహలక్ష్మి, దళిత బంధు, బీసీ కులవృత్తులకు చేయూత, సబ్సిడీ గొర్రెల పంపిణీ పథకాలపై కరీంనగర్ కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, అధికారులతో కలిసి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి గంగుల కమలాకర్ ముఖ్యఅతిధిగా హాజరై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పథకాల అమలు, అధికారులు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు.



జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి

2 లో..

## క్లస్టర్ వారిగా గణనను గడువులోగా పూర్తి చేయాల్సిన బాధ్యత ఏఈఓలదే

**కరీంనగర్ ప్రభాతవార్త:** వ్యవసాయ గణనను క్లస్టర్ వారిగా సమాచారం సేకరించి గడువులోగా పూర్తి చేయాల్సిన బాధ్యత వ్యవసాయ విస్తరణ అధికారులదని జిల్లా కలెక్టర్ బి.గోపి అన్నారు.

# గృహలక్ష్మీ దరఖాస్తుదారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు





మొదటి పేజి తురువాయి..

పథకాల అమలును, యుద్ధప్రతిపాదికన చేపట్టి లబ్ధిదారులకు అందించాలని సూచించారు. ఇందుకోసం తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. గృహలక్ష్మి పథకం నిరంతర ప్రక్రరియ అని, దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాన్ని అమలు చేస్తామన్నారు. దరఖాస్తు కూడా సులభతరంగానే ఉంటుందని, స్లాబ్ ఇల్లు ఉన్నవారు, జీఓ 59 కింద లబ్ధిపొందిన వారు ఈ పథకానికి అనర్హులన్నారు. గృహలక్ష్మీ కోసం ప్రత్యేక దరఖాస్తు ఫారమ్ అంటే ఏది లేదని, షోషల్ మీడియాలో వైరలవుతున్న ఫారమ్‌తో ప్రభుత్వానికి సంబంధం లేదన్నారు. మీరు తెల్లకాగితంపై రాత పూర్వకంగా దరఖాస్తు రాసి, ఆహార భద్రత కార్డు, ఆధార్ కార్డు, ఓటర్ ఐడి కార్డుతో కలిపి మీ స్థానిక తహసిల్దార్‌కు అందిస్తే వారు కలెక్టర్ కు అందిస్తారని చెప్పారు. గ్రామ కంఠంలో ఉన్న పాత ఇల్లు కాని, స్థలాలకు కానీ దస్తావేజు పేపర్లు ఉండవు కాబట్టి ఇంటి నెంబర్ అయిన సరే లేకుంటే ఖాళీ స్థలం ఉన్నా సరే దరఖాస్తు చేసుకోవచ్చు అని తెలిపారు. లబ్ధిదారుల ఎంపికను జిల్లా మంత్రి, కలెక్టర్ రూపొందిస్తారన్నారు. పట్టణ ప్రాంతాలకు చెందిన దరఖాస్తు దారులు మున్సిపల్ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గృహలక్ష్మీ పథకం అమలు కోసం తెలంగాణ ప్రభుత్వం నియోజకవర్గానికి ఒక నోడల్ ఆఫీసర్, ప్రతి మండలానికి ఒక స్పెషల్ వెరిఫికేషన్ అధికారిని నియమించామని చెప్పారు. రూ.3లక్షలను మూడు విడతలుగా అందస్తామని, అందులో బెస్‌మెంట్ పూర్తికాగానే మొదటి విడత రూ.లక్ష, రూఫ్ పూర్తి కాగానే 2వ విడతగా మరో రూ.లక్ష, నిర్మాణం పూర్తి అయిన తర్వాత 3వ విడతలో చివరి రూ.లక్ష అందిస్తామన్నారు. గృహలక్ష్మి లబ్ధిదారులు ఇలాగే ఇల్లు నిర్మించుకోవాలని ప్రభుత్వం ఎలాంటి నిబంధన పెట్టలేదని, ఎవరికి నచ్చిన విధంగా వారు ఇల్లు నిర్మించుకోవచ్చాన్నారు. గృహలక్ష్మీ పథకం కింద ఈనెల 10వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించి, 20వ తేదీలోగా లబ్దిదారుల వెరిఫికేషన్ పూర్తిచేస్తామన్నారు. 25వ తేదీన మొదటి విడత లబ్దిదారులకు అందిస్తామని చెప్పారు. లబ్ధిదారుల్లో ఎస్సీలు 20 శాతం, ఎస్టీలు 10 శాతం, బీసీలు 50 శాతం, దివ్యాంగుల్లు 5 వతం మించకుండా ఉండేలా చూసుకోవాలని అదికారులకు సూచించారు. గృహలక్ష్మి పథకం, మహిళ పేరుతో అందజేయడం జరుగుతుందని, స్థలం మహిళ పేరుతో ఉండాల్సిన అవసరం లేదన్నారు. పథకం కోసం మహిళ పేరిట నూతన బ్యాంకు అకౌంట్ తీయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. గృహలక్ష్మి పథకం కింద మొదటి విడతగా కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 10వేల5వందలు మంజూరు అయ్యాయని, ఇందులో కరీంనగర్ నియోజకవర్గానికి 3వేల మందికి, చొప్పదండి నియోజకవర్గానికి 1650 మంది, మనకొండుర్ నియోజకవర్గానికి 2 వేల మంది, హుజురాబాద్‌కు 2600 మంది, హుస్నాబాద్ నియోజకవర్గంలోని కరీంనగర్ జిల్లా పిరధిలో మండలాలకు 1250 మంది లబ్ధిదారులకు అందించనున్నమని తెలిపారు. తెలంగాణ ఆవిర్భావం అనంతరం రాష్ట్ర నీళ్లు, పచ్చదనంతో కళకలలాడేలా ముఖ్యమంత్రి అనేక కార్యక్రమాలను చేపట్టారని అన్నారు. కరీంనగర్ జిల్లాలో అంతర్జాతీయ ప్రమాణాలతో అత్యద్భుతంగా నిర్మించుకున్న తీగల వంతెనకు మరింత పర్యాటక శోభను సంతరించేలా ఆగస్టు 15 సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నామని, ఇకపై ప్రతి శని, ఆదివారాలలో సండె ఫండే పేరుతో కేబుల్ బ్రిడ్జి వద్ద వాహనాల రాకపోకలను రద్దు చేసి ప్రజలకు ఆహ్లాదాన్ని అందించే కార్యక్రమాలను చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. కార్యక్రమ నిర్వహనలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. బీసీ కులవృత్తుల చేయూత పథకం చెక్కులు ఈనెల 15వ తేదీలోగానే పంపిణీ చేసేందకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మైనార్టీ బంధు విధివిధానాలు త్వరితగతిన ఖరారు చేసి, మరో రెండు రోజుల్లో ప్రకటిస్తామని చెప్పారు. 2వ విడత దళితబంధు కింద నియోజకవర్గానికి 11 వందల యూనిట్లను మంజూరు చేస్తున్నామని, మొదటి విడుతలో పెండింగ్‌లో ఉన్న యూనిట్లను పూర్తిస్థాయి గ్రౌండింగ్ చేసేందుకు అధికారులు యుద్దప్రతిపాదికన చర్యలు తీసుకోవాలన్నారు. గొర్రెల పథకం మొదటి విడుతలో మంజూరు అయిన వారికి యూనిట్లు త్వరగా అందించాలని సూచించారు. 2వ విడతగా జిల్లాకు 10వేల 236 యూనిట్లను కెటాయించారని, దీనికి సంబంధించిన లబ్ధిదారుల జాబితాను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కరీంనగర్ జిల్లాకు 540 మంది విఆర్ఎల కెటాయించారని, వీరిని ఆయా శాఖల్లో నియమిస్తూ రేపటి నుండి ఆర్డర్లు జారీ చేస్తామన్నారు. విఆర్ఏల్లో 60 లోపు 439 మంది ఉంటే, 60 ఏళ్ల దాటిన వారు 107 మంది ఉన్నారని, 61 ఏళ్లు ఉన్నవారి కుటుంబ సభ్యుల విద్యార్హతను బట్టి, ఉద్యోగ నియమాకాలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ వై.సునీల్‌రావు, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్, ప్రభుత్వ విఫ్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, మానకొండూర్ చొప్పదండి, హుస్నాబాద్ శాసనసభ్యులు రసమయి, బాలకిషన్, సుంకె రవిశంకర్, సంతోష్‌కుమార్‌లు, జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి, అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మీ కిరణ్, డిసిసి చైర్మన్ కొడూరి రవీందర్, సుడా చైర్మన్ జి.వి.రామకృష్ణారావు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనీల్ గౌడ్, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలను నమ్మి మోసపోవద్దు

**- అధికారంలోకి వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే**

**- ప్రతి కార్యకర్త చురుకుగా పనిచేయాలి - ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి**

**ఓదెల, ప్రభాత వార్త:** 2014కు ముందు పాలించిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఒరగబెట్టింది ఏమి లేదని, కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలను నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి తెలిపారు. ఓదెల మండలంలోని మారుతి ఫంక్షన్ హాల్‌లో బిఆర్ఎస్ పార్టీ మండల కమిటి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి హజరైన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి మాట్లాడుతూ..... కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏమి చేయలేదని, 2014 తర్వాత తెలంగాణ రాష్టం ఏర్పడ్డాక కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులకు 24 గంటల కరెంటు, రైతు భీమా, రైతు బంధు మొదలగు పథకాలతో పాటు రెండు వేల ఫించన్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, గ్రామాలలో వాడవాడలా సిసి రోడ్లతో పాటు అనేక అభివృద్ధి పనులు చేసి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయడమే కాకుండా మిషన్ భగీరథ పథకాలు ప్రవేశపెట్టి త్రాగునీరు, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి రైతులకు సాగునీరు అందిస్తున్న ఘనత కేసీఆర్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇల్లు మంజూరు చేసి వారికి ఐదు లక్షలు ఇస్తామని చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మవద్దని నమ్మి మోసపోవద్దని అన్నారు. బిఆర్ఎస్ పార్టీలో ఉన్న ప్రతి కార్యకర్త, నాయకుడు ఒక్కో సైనికుడిలా పనిచేయాలని అన్నారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ ను అధికారంలోకి తెచ్చే విధంగా శక్తి వంచన లేకుండా పనిచేయాలని అన్నారు. కాంగ్రెస్ వాళ్ళ మాయ మాటలతో బిఆర్ఎస్‌లో చిచ్చు పెట్టేందుకు ఎత్తులు వేస్తున్నారని ఆరోపించారు. వారి ఎత్తులను చిత్తు చేసి మూడవసారి సిఎం కేసీఆర్ నే గెలిపించుకునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రేణుకాదేవి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఏఎంసి మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ ఐరెడ్డి వెంకట్ రెడ్డి, ఆర్‌బిఎస్ మండల అధ్యక్షుడు రాజు, మండల నాయకులు ఆకుల మహేందర్, చిన్న స్వామి, పులుగు తిరుపతి రెడ్డి, ఆరెల్లి మొండయ్య, ఐరెడ్డి కిషన్ రెడ్డి, నోముల ఇంద్రారెడ్డి, రెడ్డి శ్రీనివాస్, గట్టు శ్రీనివాస్, కర్రె మహేందర్ రెడ్డి, పత్తి సమ్మిరెడ్డి, గోపు నారాయణ రెడ్డి, అమ్ముల బిక్షపతి యాదవ్, తీర్థాల కుమార్, పొలోజు రమేష్, బుద్దే పొశెట్టి, ఒజ్జ శ్రీనివాస్, శ్రీకాంత్ గౌడ్, బొడకుంట నరేష్, వెయ్యిగండ్ల తిరుపతి, చింతం వెంకట స్వామి, మహేందర్, మొగిళి, సర్వర్, రాచర్ల కుమార్, నూతి శంకర్, సూత్రాల శ్రావణ్, రవి, రమేష్, రాజేశం, సర్పంచులు పులుగు తిరుపతి రెడ్డి, గుండేటి మధు యాదవ్, కర్క మల్లారెడ్డి, దామోదర రెడ్డి, తిప్పారపు చిరంజీవి, ఎల్లస్వామి, పల్లె ఓదెలు, మహిళ అధ్యక్షురాలు గుర్రం పద్మలతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# క్లస్టర్ వారిగా గణనను గడువులోగా పూర్తి చేయాల్సిన బాధ్యత ఏఈఓలదే

మొదటి పేజి తురువాయి..

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి**





బుధవారం పట్టణంలోని కృసి భవన్‌లో జాతీయ స్థానంలో 11వ వ్యవసాయ గణన నిర్వహించడం గాను జిల్లా స్థాయిలో వ్యవసాయ శాక, ప్రణాళిక శాఖ అధికారులకు రాష్ట్ర అర్థ గణాంక శాఖ ఆధ్వర్యంలో 11వ వ్యవసాయ గణన కమాతాల లెక్కింపుపై సమగ్ర శిక్షణ నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామాల వారీగా రైతుల వారీగా కమతముల వివరాలు సేకరించి వివిధ అభివృద్ధి ప్రణాళికలను, సామాజిక ఆర్థిక విధానములను తయారు చేయుటకు వ్యవసాయ గణన, కమతాల లెక్కింపు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. కస్టర్ వారిగా వ్యవసాయ విస్తరణ అధికారులను గణకులుగా మొదటిసారి నియమించడం జరిగిందని, ఈ గణనను గడువులోగా సమాచారం సేకరించి పూర్తి చేయవలసిన బాధ్యత ఏఈఓలపై ఉందని, అత్యంత పగడ్బందీగా రైతు వారి సమాచారం సేకరించి రోజువారీగా పర్యవేక్షణ అధికారులకు పంపించాలని కలెక్టర్ ఆదేశించారు. గణన ప్రనతి ఐదు సంవత్సరాలకు ఒకసారి మూడు దశలలో చేపట్టిన జరుగుతుందని, ఈ దఫ గణన పూర్తిస్థాయిలో ప్రత్యేకముగా తయారు చేయబడిన అప్లికేషన్ ద్వారా మొబైల్ లేదా లాప్‌టాప్ ఉపయోగించి నిర్వహించడం జరుగుతుందన్నారు. మొదటి దశలో కమతముల వర్గీకరణ, రెండవ దశలో పంటల వివరములు, నేటి పారుదల వివరములు సేకరించడం జరుగుతుందన్నారు. మూడవ దశలో ఎరువులు, క్రమి సంహారక మందలు వాడకం, వాసు సంపద, వ్యవసాయ పరికరములకు సంబంధించి సమాచారం సేకరించబడునని తెలిపారు. గణన వలన కామదములవారీగా విస్తీర్ణము, యజమాని, సాగు చేయుదారుని వివరాల వారిగా, సామాజిక వర్గాల వారీగా, స్త్రీ, పురుషుల వారిగా గణన చేయడం జరుగుతుందన్నారు. గణన మొదటి దశ ఆగస్టు మాసంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ముఖ్య ప్రణాలిక అధికారి కొమురయ్య, డిపిఓ వీర బుచ్చయ్య, లీడ్ డిస్ట్రిక్ మేనేజర్ ఆంజనేయులు, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి, రాష్ట్ర అర్థగనంక శాఖ శిక్షణాధికారులు వెంకటరమణ, సహాయ సంచాలకులు హరికృష్ణ, ఉపనంకాధికారి శ్రీనివాస్, ప్రణాళిక, గణాంక అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు

మొదటి పేజి తురువాయి..

బుధవారం జిల్లా కేంద్రంలో ఉన్న జిల్లా ఆసుపత్రి, మాతా, శిశు ఆరోగ్య కేంద్రానన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఉన్న ఫార్మసీ, రిజిస్ట్రేషన్, ఓపి సేవలు, గైనకాలజీ సేవలు, ఆరోగ్య శ్రీ కేంద్రం, స్కానింగ్, ఆసుపత్రి పరిసరాలను నిశితంగా పరిశీలించిన కలెక్టర్ పరిసరాల పరిశుభ్రత పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో ఆర్ఓ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆర్ఓ వాటర్ ట్రీమ్మెంట్ ప్లాంట్ ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రిలోని రోగులతో కలెక్టర్ అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ప్రైవేట్ ఆసుపత్రి కంటే ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని, వైద్యులు మంచి సేవలు అందిస్తున్నారని, ఆసుపత్రి సిబ్బంది బాగా చూసుకుంటున్నారని రోగులు, సహాయకులు కలెక్టర్‌కు తెలిపారు. ప్రైవేట్‌కు ధీటుగా మెరుగైన సేవలు ప్రభుత్వ ఆసుపత్రులలో అందిస్తున్నామని, ప్రభుత్వం కల్పించిన సదుపాయాలు వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ తనిఖీలలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాకాంత్, ఆర్ఎంఓ డాక్టర్ శౌరయ్య, సంబంధిత అధికారులు తదితరులున్నారు.



# గల్ఫ్ నుండి మృతదేహాన్ని తెప్పించి మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే రవి శంకర్

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం మానాల గ్రామానికి చెందిన తరాల రాజ్ కుమార్ అనే యువకుడు జీవనోపాధి నిమిత్తం గల్ఫ్ దేశం వెళ్ళి అక్కడ కంపెనీకి సంబంధం లేకుండా ఇతర పనులకు వెళ్ళి ఇటీవల గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందిన సంఘటనకు కుటుంబంలో విషాదం నెలకొనగా విషయం తెలుసుకున్న చొప్పదండి ఎమ్మెల్యే రవి శంకర్ వెంటనే గల్ఫ్ లో ఉన్న తమ మిత్ర బృందం ఆధ్వర్యంలో రాజ్ కుమార్ మృతదేహాన్ని స్వగ్రామానికి రప్పించేందుకు కృషి చేశారు. ఈ మేరకు మృతదేహం ఎయిర్ పోర్ట్ నుండి వాహనం ఏర్పాటు చేయగా బుధవారం మానాలకు చేరుకోగా ఎమ్మెల్యే రవి శంకర్ తో పాటు బిఆర్ఎస్ నాయకులు బాధితుడి కుటుంబాన్ని పరామర్శించి రూ. 10 వేల ఆర్థిక సహాయం కూడా అందజేశారు.

**- అగ్ని ప్రమాద బాధితులకి 10వేల సహాయం అందించిన ఎమ్మెల్యే.....**

కాగా మండలంలోని బలవంతపూర్ గ్రామంలో నాగుల రమేష్ అనే వ్యక్తి ఇల్లు ఇటీవల షార్ట్ సర్క్యూట్ వల్ల దగ్ధం కాగా బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే రవి శంకర్ పరామర్శించారు. పేద కుటుంబానికి చెందిన రమేష్ కిఎమ్మెల్యే రూ. 10 వేల నగదు సహాయాన్ని అందించారు. అంతేకాకుండా బాధితుడికి నిత్యవసర వస్తువులను మల్యాల వర్తక సంఘం ఆధ్వర్యంలో అందించేందుకు ఏర్పాట్లను కూడా చేశారు. ఈ కార్యక్రమంలో మల్యాల మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, మల్యాల సింగిల్ విండో చైర్మన్ ముత్యాల రామలింగారెడ్డి, సాగర రావు, రైతుబంధు అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, మార్కెట్ కమిటి ఉపాధ్యక్షులు శివ కుమార్, విండో డైరెక్టర్లు కాటిపల్లి శ్రీనివాస్ రెడ్డి, తాటిపాముల జగదీశ్వర్ పాల్గొన్నారు.

# మహిళ మెడలో చైన్ స్నాచింగ్ కు పాల్పడ్డ ఆగంతకులు

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం లంబాడిపల్లి గ్రామానికి చెందిన పొన్నం రాజవ్వ అనే మహిళ బుధవారం మల్యాల క్రాస్ రోడ్డు వద్ద నుండి నడుచుకుంటూ వెళ్లగా కరీంనగర్ - జగిత్యాల మార్గంలోని క్రాస్ రోడ్డు వద్ద గుర్తు తెలియని ఇద్దరు ఆగంతకులు యాక్టివా వాహనంపై వచ్చి మెడలోని పుస్తెలతాడు తెంచి చైన్ స్నాచింగ్ కు పాల్పడ్డట్లు మల్యాల ఎస్ఐ తీగల అశోక్ తెలిపారు. కాగా నీలి రంగు యాక్టివా వాహనంపై ఆగంతకులు అక్కడి నుండి పరారైనట్లు సిసి కెమెరా ఫుటేజ్ లో రికార్డు అయినట్లు తెలిపారు. వీరిని గుర్తుపట్టి ఆచూకీ తెలిపిన వారికి పోలీస్ శాఖ తరపున తగిన పారితోషకం అందజేయడం జరుగుతుందన్నారు. సమాచారాన్ని పోలీసులకు తెలిపిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని, ప్రజలు ఆగంతకులను గుర్తు పట్టి వెంటనే మల్యాల ఎస్ఐ సెల్ నెంబర్ 8712656830 లేదా మల్యాల సిఐ సెల్ నెంబర్ 8712656818 నెంబర్ కు సమాచారం అందించాలని ఎస్ఐ అశోక్ కోరారు. ఇదిలా ఉండగా చైన్ స్నాచింగ్ సంఘటన జరిగిన నేపథ్యంలో ముఖ్యంగా మహిళలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానిత వ్యక్తుల పట్ల పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని కూడా ఆయన మల్యాల మండల ప్రజలకు సూచించారు.

# గోదావరి నదిలో దూకి వ్యక్తి ఆత్మహత్య

ధర్మపురి,ప్రభాతవార్త :

ధర్మపురి మండలం రాయపట్నం గ్రామ శివారులో గల గోదావరి నదిలో దూకి బుధవారం మంచిర్యాల జిల్లా టీకానపెల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.ఎస్సై దత్తాద్రి తెలిపిన వివరాల ప్రకారం టీకానపెల్లి గ్రామానికి చెందిన నరేందుల రాజయ్య (58) కొన్ని సంవత్సరాల నుండి మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్నాడు.మూత్రపిండాల వ్యాధికి సంబంధించి ఆపరేషన్ చేసుకునే విషయంలో భయపడి ఇంటి నుండి బయటకు వెళ్లి గోదావరి నదిలోకి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.మృతుని కుమారుడు వెంకటేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు.

# బాలయ్యను సన్మానించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణ తులసినగర్‌కు చెందిన చిట్యాల బాలయ్య 80 సంవత్సరాలుగా యోగా చేస్తూ శిక్షణ ఇస్తూ వయస్సు 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నేడు ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో బాలయ్యను సన్మానించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.వెంట ఎఫ్ సిఎస్ డైరెక్టర్ ఆరుముల్ల పవన్,మాజీ కౌన్సిలర్ కల్పన,ప్రశాంత్,తదితరులు ఉన్నారు.

# రాష్ట్రంలో విద్య,ఉపాధికి అధిక ప్రాధాన్యం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల రూరల్ మండల కండ్లపల్లి గ్రామంలో అంబ్కేదర్ విగ్రహ ఏర్పాటకు భూమిపూజ చేసి,విగ్రహ ఏర్పాటుకు రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు దామో దర్,తిరుపతి,రజిత,శేఖర్,ఎంపిటిసి సౌజన్యతిరుపతి,ఉప సర్పంచ్ కత్తి నర్సయ్య,బాలే శంకర్,దుమాల రాజ్‌కుమార్,గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు నర్సయ్య,నారాయణ,నడిపి గంగారాం,నరేష్,శంకర్, గౌడ సంఘం అధ్యక్షులు రవి,గ్రామ శాఖ అధ్యక్షులు కొల గంగా రావు,నాయకులు ప్రభాకర్‌రావు,భూమ రావు,తదితరులు పాల్గొన్నారు.

# వేగురుపల్లిలో యువకుడి ఆత్మహత్య

మానకొండూర్, ప్రభాతవార్త :

మండలంలోని వేగురుపల్లి గ్రామంలో కనుకుట్ల ప్రభాకర్(43)అనే యువకుడు కుటుంబ ఆర్థిక ఇబ్బందులు తాళలేక పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకుని బుధారం మృతిచెందినట్లు మానకొండూర్ సీఐ రాజ్‌కుమార్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వేగురుపల్లి గ్రామానికి చెందిన కనుకుట్ల ప్రభాకర్ ఆర్థిక ఇబ్బందులతో ఈనెల 6న గ్రామంలోని మామిడి తోటలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించగా గ్రామస్తులు చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రభాకర్ బుధవారం మృతిచెందాడు. మృతునికి భార్య కోమల, ముగ్గురు కూతుర్లు ఉన్నారు. తండ్రి మృతితో ముగ్గురు కూతుర్ల రోదనలు పలువురిని కంటతడి పెట్టించాయి.

# ఎస్సైకి ఎంపికైన రాజేశ్వర్‌ను అభినందించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ఇటీవల ప్రకటించిన సివిల్ ఎస్సై పోటీ పరీక్షా ఫలితాల్లో ఎంపికైన జగిత్యాల పట్టణం 4వ వార్డు మహాలక్ష్మి నగర్‌కు చెందిన పడాల రాజేశ్వర్‌ని శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.ఈ కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలర్ క్యాదాసు నవీన్,సోషల్ మీడియా కన్వీనర్ అలిశెట్టి వేణుగోపాల్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాలే రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన గృహలక్ష్మి దరఖాస్తులు

వీణవంక, ప్రభాత వార్త:



రాష్ట్ర ప్రభుత్వం పేదలకు పక్కా గృహాలు నిర్మించుకోవాలని ప్రతిష్టాత్మకంగా గృహలక్ష్మి పథకానికి బుధవారం నుండి దరఖాస్తులు ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్యాలయాల్లో స్వీకరిస్తుండగా ఒక్క రోజు గడువు ఉందని దరఖాస్తు దారులు ఆందోళనకు గురి కాకుండా ఉండాలని, ఇది నిరంతరం ప్రక్రియగా కొనసాగుతుందని ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి ప్రకటించారు.

# రూ.3 లక్షలు ఎల్వోసి అందజేసిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణ 38వ వార్డుకి చెందిన కె.సుదర్శన్ వెన్నెముక సంబందిత వ్యాధితో బాదపడుతూ ఉండగా స్థానిక నాయకులు విషయాన్ని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా స్పందించిన ఎమ్మెల్యే సిఎం సహాయనిది ద్వారా నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం రూ.3 లక్షల ఎల్వోసిని సుదర్శన్,కుటుంబ సభ్యులకు స్వయంగా వారి స్వగృహంలో అందజేసిన జగిత్యాల శాసన సభ్యులు డా.సంజయ్ కుమార్.ఎల్వోసి మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యేకు సుదర్శన్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు దాసరి లావణ్య ప్రవీణ్,బోడ్ల జగదీష్,తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## స్కానర్ అప్‌డేట్ చేస్తామంటూ వ్యాపారులను మోసం చేసిన అపరిచిత వ్యక్తి

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలోని ముగ్గురు వ్యాపారులను డబ్బుల చెల్లింపునకు వినియోగించే స్కానర్ ను అప్డేట్ చేస్తానంటూ ఓ అపరిచిత వ్యక్తి ముగ్గురు వ్యాపారులను మోసం చేసిన ఘటన జమ్మికుంట పట్టణంలో చోటుచే సుకుంది. హుజురాబాద్ ఏసిపి ఎల్. జీవన్ రెడ్డి, సిఐ రమేష్ బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ..... జమ్మికుంట పట్టణానికి చెందిన వ్యాపారులు ఆకినపల్లి శివ శంకర్, అనంతుల రమేష్, అనంతుల శివ కుమార్ ల షాపులలో పేటిఎం స్కానర్ ను వినియోగిస్తున్నారు. వీరి వద్దకు అరవింద్ అనే అపరిచిత వ్యక్తి మార్చి 4న ముగ్గురు వ్యాపారుల దుకాణాల వద్దకు వచ్చి పేటిఎం కు సంబంధించిన స్కానర్ ను అప్డేట్ చేస్తానని నమ్మబలికాడు. అనంతరం అపరిచితుడు మూడు చోట్ల ముగ్గురు వ్యాపారుల వద్ద వారి సెల్‌ఫోన్ తీసుకుని ఫోన్‌లోని పోస్ట్‌పెయిడ్ ద్వారా పేటిఎం కంపెనీ నుండి రమేష్ అనే వ్యాపారి పేటిఎం నుండి రూ, 60వేలు వ్యాపారికి తెలియకుండా రుణం తీసుకున్నాడు. అనంతరం కొత్తూరు సమ్మిరెడ్డి అనే వ్యాపారి సెల్ ఫోన్ ద్వారా పేటిఎం నుండి 48 వేల రూపాయలను అప్పుగా తీసుకున్నారు. అదే విధంగా శివ కుమార్ సెల్ ఫోన్ నుండి పేటిఎం ద్వారా 42 వేల రూపాయలను వారికి తెలియకుండా అపరిచిత వ్యక్తి లోన్ తీసుకున్నట్లు బాధితులు తెలిపారని ఏసిపి చెప్పారు. అలా తీసుకున్న డబ్బులను వెంటనే జమ్మికుంట కు చెందిన గంగారం అనే వ్యక్తికి పంపించాడని తెలిపారు. కాగా పేటిఎం స్కానర్ ను అప్డేట్ చేస్తున్నాడని వ్యాపారులు నమ్మారు. పోస్ట్ పెయిడ్ ద్వారా తీసుకున్న రుణం చెల్లించాలని కంపెనీ నుంచి పలుమార్లు ఫోన్లు రావడంతో మోసపోయామని గుర్తించిన వ్యాపారులు మంగళవారం జమ్మికుంట పోలీసులకు భాధితులు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. ప్రజలు, వ్యాపారులు అపరిచితుల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎవరికి కూడా ఓటిపిలు చెప్పొవద్దని, సెల్‌ఫోన్లు ఇవ్వవద్దని అపరిచిత వ్యక్తులు తారసపడితే స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఏసిపి సూచించారు. ఈ సమావేశంలో పట్టణ సిఐ బర్పాటి రమేష్, ఎస్ఐ యూనిస్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన బోయిని కనకయ్య(48) తండ్రి రాధాకృష్ణ మద్యానికి బానిసై అప్పుల బాధతో ఈనెల 6న తమ ఇంటి ముందు పురుగుల మందు తాగగా కుటుంబ సభ్యులు సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. కాగా బుధవారం మధ్యాహ్నం కనకయ్య చికిత్స పొందుతూ చనిపోయాడు. అతని భార్య బోయిని గట్టవ్వ పోత్కపల్లి ఎస్ఐ శ్రీధర్ కు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి గాయాలు

మంథని రూరల్ - ప్రభాతవార్త

మంథని మండలంలోని ఎక్లాస్‌పూర్ గ్రామంలోని ఖమ్మంపల్లి క్రాస్‌రోడ్డు వద్ద బుధవారం గ్రామానికి చెందిన నాంపల్లి రాజు అనే వ్యక్తి రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన కారు ఢీకొనటంతో రాజుకు తీవ్రంగా గాయాలైయ్యాయి. కారు డ్రైవర్ కారును వేగంగా ప్రమాదం స్తలం నుండి పారిపోయాడు, తీవ్రంగా గాయాలైన రాజును మంథని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అక్కడి నుండి కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండల హనుమాజీ పేట్ గ్రామానికి చెందిన పెద్ద బొడ్డు గంగన్న, శ్రీనివాస్ తండ్రి బుచ్చమల్లు అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.వెంట సర్పంచ్ దామోదర్, తిరుపతి,రజితశేఖర్,ఎంపిటిసి సౌజన్య తిరుపతి,నాయకులు రాజనర్సయ్య, నరేష్, మహేష్,హరీష్, చంద్రయ్య ఉన్నారు.

# మద్యం.. డబ్బు పంపిణీ చేయకుండా.. ఎన్నికల్లో పోటీ చేసే దమ్ము.. ధైర్యం ఉందా..!

## ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సవాలు

రాయికల్, ఆగష్టు 9, ప్రభాతవార్త



మద్యం.. డబ్బు పంపిణీ చేయకుండా.. ఎన్నికల్లో పోటీ చేసే దమ్ము.. ధైర్యం ఉందాయని, చివరి శ్వాస వరకు ప్రజా సేవలోనే ఉంటామని, ఎన్నికల్లో గెలవడమే లక్ష్యం కాదు.. ప్రజా సేవా ప్రధానమైనదని పట్టణంలో బుధవారం నిర్వహించిన యువజన కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలను పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి బీఆర్ఎస్ ప్రభుత్వానికి సవాల్ విసిరాడు. యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా రాయికల్‌కు రాగా జీవన్‌రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ ఆదివాసీల హక్కుల సాధన కోసం అందరు పాటుపడాలన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రాయికల్‌లో వరదల సందర్భంగా రాయికల్ పర్యటించినపుడు ఆదివాసీ విద్యార్థి పారా మెడికల్ కోర్సు పూర్తి చేసిన రిజిస్ట్రేషన్ కాకపోవడంతో తాను హైదరాబాద్‌లో పారా మెడికల్ కమీషనర్ వద్దకు వెళ్లి రిజిస్ట్రేషన్ పూర్తి చేసి, విద్యార్థినీ ఆకుల మౌనికకు పత్రాలు అందజేయడం సంతృప్తినిచ్చిందన్నారు. యువజన కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, సమాజంలోని నిరుపేద వర్గాల ప్రజలు, బలహీన వర్గాలు, దళితులు, గిరిజనులు, అల్పసంఖ్యాక వర్గాల ప్రజల హక్కుల సాధన కోసం యువజన విభాగం ముందుండి పోరాటం చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని స్పందింపజేసి, రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో ప్రధాన పాత్ర పోషించారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆశిస్తే, నిరాశ ఎదురైందని, కొత్తగా 23 జిల్లాలు ఏర్పాటు చేసిన 23ఉద్యోగాలు కూడా అదనంగా కల్పించలేదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 20వేల ఖాళీలున్నాయని, గతంలో విద్యా వాలంటీర్‌తో బోధనకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపడితే కేసీఆర్ విద్యా విధానంతో వాలంటీర్ వ్యవస్థను సైతం రద్దు చేశారని, ఉద్యోగాలు భర్తీ చేయడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి 10లక్షల మంది గల్ఫ్‌లో ఉపాధి పొందుతూ నెలకు భారతదేశానికి రూ. 10వేల చొప్పు పంపినా రూ. వెయ్యికోట్లు, ఏడాదికి 12వేల కోట్లు, తొమ్మిదేళ్లలో కోటి 8వేల కోట్ల విదేశీ మారకద్రవ్యం సమకూర్చారన్నారు. ఎన్నికల్లో మద్యం పంపిణీ చేయకుండా కొట్లాడతానని ఇటీవల మంత్రి కేటీఆర్ అన్నారని, అది మీ ఒక్కరికేనా రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలకు వర్తిస్తుందాయని ప్రశ్నించారు. ఇన్ని రోజులు మద్యం, డబ్బులు పంపిణీ చేసి గెలుస్తున్నామని ఇప్పుడు గుర్తుకు వచ్చిందా అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బత్తిని నాగరాజు, ఇద్దం సుధీర్, మైపాల్‌రెడ్డి, ఎద్దండి దివాకర్, మున్న, షాకీర్, నరేష్, భూమయ్య, శ్రీకాంత్, రాకేష్, రామ్, దిలీప్, గోపాల్, మసూర్, మహేందర్ ఆదిరెడ్డి, రమేష్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.


# రాష్ట్రంలో నిరుద్యోగం కొట్టుమిట్టాడుతుంది

కోరుట్ల, ఆగష్టు 9, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో అవినీతి, యువజన వ్యతిరేక పాలన కొనసాగుతుందని, రాష్ట్రంలో నిరుద్యోగం కొట్టుమిట్టాడుతుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనికెల నవీన్‌కుమార్ అన్నారు. పట్టణంలోని వాసవీ గార్డెన్‌లో బీజేపీయువ కోరుట్ల నియోజకవర్గ స్థాయి సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని మోసం చేసి గత ఎన్నికల ముందు మాయమాటలతో మభ్యపెట్టిన అధికారంలోకి వచ్చిందన్నారు. నిరుద్యోగులను మోసం చేసిన బీఆర్ఎస్ పార్టీని రాబోయే ఎన్నికల్లో ఓడించి, రాష్ట్రంలో బీజేపీ జెండా ఎగురవేసేందుకు కార్యకర్తలంతా కంకణం భిగించాలన్నారు. ఈ నెల 11న నిరుద్యోగ యువత సమస్యలపై కలెక్టరేట్ ముట్టడించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పట్టణాధ్యక్షుడు కలాల సాయిచంద్, జిల్లా కార్యదర్శి చింత అనీల్, నియోజకవర్గ కన్వీనర్ సుఖేందర్‌గౌడ్, మెట్‌పల్లి అధ్యక్షుడు బొడ్ల రమేష్, కౌన్సిలర్ పెండెం గణేష్, జిల్లా నేతలు మహేష్, విజయ్, నరేష్, రమేష్, ప్రశాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## సాయి జీనియస్ విద్యార్థుల క్షేత్ర స్థాయి పర్యటన

కోరుట్ల టౌన్, ఆగష్టు 9, ప్రభాతవార్త



పట్టణంలోని భీమునిదుబ్బలో గల సాయి జీనియస్ హైస్కూల్ విద్యార్థులు క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా స్థానిక పశువైద్య కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల హెడ్ సుజాత సింగ్ విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. జంతువుల పెంపకం వాటి సంరక్షణ ఆరోగ్య విషయాలపై విద్యార్థులకు వివరించారు. కళాశాలలోని ల్యాబ్‌కు వెళ్లి పశువులకు నిర్వహించే పరీక్షలు తెలిపారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ చౌకి రమేష్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువే కాకుండా క్షేత్రస్థాయిలో పర్యటనలో పలు విషయాలపై అవగాహన పెంపొందించామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుధారాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమీషనర్‌కు సన్మానం

కోరుట్ల టౌన్, ఆగష్టు 9, ప్రభాతవార్త



కోరుట్ల మున్సిపల్ కమీషనర్‌గా నూతనంగా బాధ్యతలు తీసుకున్న రాజేశ్వర్‌ను మున్సిపల కార్యాలయంలో నేషనల్ హాకర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ అధ్యక్షుడు షాహెద్ మహ్మద్ షేక్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో తైబజారు పన్ను రద్దు చేయాలని కోరారు. ఈ విషయాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని కమీషనర్ హామి ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో నాకులు బాలయ్య, సుభాన్, హనీష్, తిరుపతి, హన్మక్క, మల్లవ్వ తదితరులు పాల్గొన్నారు.

# 12న గద్దరన్న యాదిలో ఘన నివాళి

కథలాపూర్, ఆగష్టు 9, ప్రభాతవార్త



మండల కేంద్రంలో ఈ నెల 12న గద్దరన్న యాదిలో అనే కార్యక్రమం చేపట్టి ఘన నివాళులర్పించనున్నామని సామాజిక తెలంగాణ ధూంధాం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మారంపల్లి రవీందర్ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతదేశ పీడిత ప్రజల గొంతుక ప్రజా యుద్ధనౌక గద్దరన్న మరణం యావత్తు మానవ సమాజానికి తీరనిలోటని, కవి, రచయిత, వాగ్గేయకారుడు నిరంతరం ఆరు దశాబ్దాలుగా ప్రజల కోసమే తన జీవితాన్ని చివరి దాకా అంకితమిచ్చిన గొప్ప ప్రజాగాయకుడు గద్దరన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజా, దళిత సంఘాల నాయకులు, మేధావులు, అన్ని రాజకీయ పార్టీలు, కవులు, కళాకారులు, మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు కలిగోట రాజన్న, బత్తుల నరేష్, లక్ష్మీరాజం శ్రీధర్, జలేందర్, నర్సయ్య, దశరథం, శ్రీధర్, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ ఉపాధ్యాయుల ఎంపిక

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలంలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ ఉపాధ్యాయుల, ఆయా పోస్టులు భర్తీ చేసినట్లు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఎల్లయ్య గౌడ్, సూపర్ వైజర్ శంకరమ్మలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జోగాపూర్ గ్రామంలో అంగన్‌వాడీ 1వ టీచర్‌గా తంగళ్లపల్లి మౌనిక, కొత్తపేట గ్రామ అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలుగా ఎర్రం మానసలు నియామకమైనట్లు తెలిపారు. మల్యాల రెండవ అంగన్‌వాడీ ఆయాగా మెరుపుల మంజుల, చందుర్తి రెండవ ఆయాగా సౌందర్య, మర్రిగడ్డ ఒకటవ ఆయాగా బుర్ర రజిత నియామకమైనట్లు అధికారులు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీకి వెన్నెముక యువజన కాంగ్రెస్

ముత్తారం, ప్రభాతవార్త.



కాంగ్రెస్ పార్టీకి వెన్నెముక యువజన కాంగ్రెస్ అని యువజన కాంగ్రెస్ ముత్తారం మండల అధ్యక్షుడు బియ్యాని శివ కుమార్ అన్నారు. ముత్తారం మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ ముత్తారం మండల అధ్యక్షుడు బియ్యాని శివ కుమార్ యూత్ కాంగ్రెస్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామ గ్రామాన యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తామని, రాబోయే ఎన్నికల్లో మంథని నుంచి శ్రీధర్ బాబు, రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతీ యువజన కాంగ్రెస్ కార్యకర్త కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు వాజిద్ పాషా, ముత్తారం సర్పంచ్ తూటి రజిత రఫీ, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గాదం శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్, రాజబాబు, శ్రీనివాస్, ప్రదీప్, పవన్ కల్యాణ్, రాజ్‌కుమార్, రత్నాకర్, సురేష్, రాజేందర్ తదితరులున్నారు.

# సర్పంచ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే

మానకొండూర్, ప్రభాతవార్త :



మండలం కెల్లేడు గ్రామసర్పంచ్ మాతంగి పుల్లయ్య గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. బుధవారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ ఆసుపత్రికి చేరుకొని సర్పంచ్ పుల్లయ్యను పరామర్శించి, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు రమేష్, టీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## సరస్వతీ శిశుమందిర్‌లో గ్రీన్ డే వేడుకలు

కోరుట్ల, ఆగష్టు 9, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీసరస్వతీ శిశుమందిర్ హైస్కూల్‌లో చెందిన విద్యార్థులు పాఠశాలలో గ్రీన్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రీ ప్రైమరీ విద్యార్థులు పచ్చదనానికి సంబంధించిన ప్రకృతి వర్ణప్రసాదదాయనికి సంబంధించిన పలు రకాల పండ్ల మొక్కలు, ఫలాల రూపంలో పలు రకాల వేషధారణలో అందరిని అలరించి, వాటి ప్రత్యేకతను వివరించారు. విద్యార్థులు చిన్ననాటి నుండే ప్రకృతి, పచ్చదనం, వాటిని కాపాడుకోవడం ఎలా, వాటిని ఎలా ఉపయోగించుకోవాలి, సమాజానికి ఏ విధంగా ఆకుపచ్చ ప్రకృతి, పర్యావరణం పట్ల మనకున్న ప్రేమను సూచించడం, నేర్చుకోవడం నిజంగా విద్యార్థులకు, పర్యావరణానికి మంచి బంధం ఏర్పడుతుందని పాఠశాల ప్రధానాచార్యులు వెంకటేష్ తెలిపారు. కరస్పాండెంట్ నీలి శ్రీనివాస్, ఆచార్య బృందం, ప్రబంధకారిణి, సమితి సభ్యులు పాల్గొన్నారు.

## హత్య కేసులో అనుమానితుల ఇండ్ల ధ్వంసం

కోరుట్ల, ఆగష్టు 9, ప్రభాతవార్త



ఈ నెల 8న జరిగిన కౌన్సిలర్ భర్త పోగుల లక్ష్మీరాజం హత్యకు గురికాగా, ఈ హత్యలో నలుగురి నాగరాజు, త్రిమూర్తి, సత్య నారాయణ, వంశీలపై అనుమానం ఉందని మృతుని బంధువులు పోలీసు స్టేషన్ ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో త్రిమూర్తి, నాగరాజు అనే వ్యక్తులు వారు కిరాయి ఉన్న ఇండ్ల లోని గుర్తు తెలియని దుండగులు ఇంట్లోకి చొరబడి నేరస్తులకు ఇండ్లలో ఎందుకు కిరాయి ఇచ్చారని బెదిరించినట్లు సమాచారం. బెదిరింపులతో పాటూ ఇంట్లోని విలువైన సామాగ్రిని ధ్వంసం చేసి పరారైనట్లు ఇంటి యాజమానులు తెలిపారు. తమకు ప్రాణభయం ఉందని రక్షణ కల్పించాలని పోలీసులను ఆ శ్రయించారు. ఈ విషయమై సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని ధ్వంసమైన ఇండ్లను పరిశీలించి, ఇంటి యాజమానుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై

# కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ ఎఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలి

జగిత్యాల,ప్రభాతవార్త :



ఎఎన్ఎంలు తమను రెగ్యులరైజ్ చేయాలని రోజుకో రకంగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు.ప్రభుత్వం 15 లోగా క్రమబద్దీకరిస్తున్నట్లు నిర్ణయం తెలుపకపోతే 16 నుండి ఏఐటియుసి ఆధ్వర్యంలో సమ్మె చేస్తామని ఏఐటియుసికి అనుబంధంగా కొనసాగుతున్న తెలంగాణ రాష్ట్ర ఎఎన్ఎంల సంఘం ప్రధాన కార్యదర్శి గాండ్ల మధురిమ హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్హెచ్ఎంలో పనిచేస్తున్న కాంట్రాక్టు,ఔట్ సోర్సింగ్ ఎఎన్ఎంలను బేషరత్‌గా రెగ్యులర్ చేయాలని కోరుతూ ఏఐటియుసి చేపట్టిన నిరసన కార్యక్రమంలో జగిత్యాలలో బతుకమ్మ ఆడి పాడారు.బుధవారం జగిత్యాల కలెక్టర్ కార్యాలయం ముందు ఎఎన్ఎంలు బతుకమ్మ ఆడి ప్రభుత్వంపై నిరసన తెలిపారు.రాష్ట్ర కార్యదర్శి గాండ్ల మధురిమ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఎఎన్ఎంలు పద్మ, స్వరూపరాణి, శారద, సౌజన్య, రజిత,జయప్రదం, నీరజ, మేరి, వసంత,సుప్రియ,సుమలత,యమున,సరోజ,కోమల,ఎలిజబెత్‌రాణి,శిరీష,గణిత,జమున,చిలుకమ్మ, సునీత,శంకరమ్మ,మహేశ్వరి,రాధ,మధులత,తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి ధరఖాస్తులకు గడువు పొడిగించాలి

జగిత్యాల,ప్రభాతవార్త :

తెలంగాణ ప్రభుత్వం సొంత నివాస స్థలం ఉండి గృహం లేని పేదవారికి స్వంత గృహ నిర్మాణం కోసం రూ.3 లక్షలు ఆర్థిక సాయానికి గాను గృహలక్ష్మి పథకం ప్రకటించిన విషయం అందరికీ విధితమే.ఐతే లబ్దిదారులు ధరఖాస్తులు చేసుకోవడానికి మూడు రోజులు మాత్రమే సమయం ఉండడంతో లబ్దిదారులు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో సొంత ఇల్లు లేని పేదలు చాలా సంఖ్యలో ఉండడంతో, అలాగే ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకానికి మహిళలే అర్హులని చెప్పడం,స్థల యజమానులు పురుషులు కావడంతో స్త్రీల పై గిఫ్ట్ డీడ్ చేయించుకోవాల్సిన అవసరం ఉంటుందని అలాగే



సంబంధిత పత్రాలు సేకరించడంలో సమయం తక్కువ ఉండడంతో మరకొంత సమయాన్ని కేటాయించి ధరఖాస్తుల స్వీకరణ తేదీనీ పొడిగించాలని వారన్నారు. ఎవరిపైనా ఉన్నా అర్హులుగా గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల గంగాధర్,సహ కార్యదర్శి అలిశెట్టి ఈశ్వరయ్య,నియోజకవర్గ అధ్యక్షులు తిరుపురం రాంచందర్‌లు పాల్గొన్నారు.

## యమధర్మరాజు ఆలయంలో అభిషేకం

ధర్మపురి,ప్రభాతవార్త :



భరణి నక్షత్రం సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మి నృసింహస్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీయమధర్మరాజు ఆలయంలో అర్చకులు బుధవారం అభిషేకం నిర్వహించారు.ఉదయం వేళలో స్వామివారికి మన్యసూక్తం,ఆయుష్య సూక్తంతో అభిషేకం నిర్వహించారు.అలాగే హోమం,హారతి,మంత్రపుష్పం తదితర కార్యక్రమాలు నిర్వహించగా భక్తులు యమధర్మరాజు ఆలయంతో పాటు శ్రీ లక్ష్మి నృసింహస్వామి వారిని దర్శించుకున్నారు.

## ఘనంగా మహేష్‌బాబు జన్మదిన వేడుకలు

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :



సూపర్ స్టార్ ప్రిన్స్ మహేష్‌బాబు జన్మదిన వేడుకలను బుధవారం జగిత్యాల పట్టణంలోని బాలాజీ థియేటర్‌లో ప్రిన్స్ మహేష్‌బాబు అభిమానులు వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలను పురస్కరించుకొని కేక్‌కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు.ఈ సందర్భంగా అభిమాన సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రిన్స్ మహేష్‌బాబు తన నటనతో సినీ అభిమానులనే ఆకట్టుకుంటున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కూతురు శేఖర్,పోతునక మహేష్,మోయిస్,ముజ్జు,ఆసీఫ్,సాయి మల్లేష్,గటమనేని ఫ్రెండ్స్ సర్కిల్ పాల్గొన్నారు.

## దేశ సైనికుల సేవలు ఎంతో గొప్పవి

గోదావరిఖని, ప్రభాతవార్త.



దేశ సైనికుల సేవలు ఎంతో గొప్పవని మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ అన్నారు. బిజెపి రామగుండం అసెంబ్లీ కన్వీనర్ పిడుగు క్రిష్ణ ముదిరాజ్ ఆధ్వర్యంలో మేరీ మాటి మేర దేశ్ కార్యక్రమంలో భాగంగా గోదావరిఖని ఎల్‌బినగర్ మండలం జవహర్ నగర్ శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ, బిజెపి జిల్లా అధ్యక్షుడు రావుల రాజేందర్ హాజరై ఈ సందర్భంగా దేశ మాజీ సైనికులు ఒడెల శ్రీనివాస్, బి.అజయ్ కృష్ణ, ఐ.శంకర్, కె.శ్రీనివాస్, టి.రవీందర్, సిహెచ్.రాంబాబు, కె.సునీల్, ఎస్.సంతోష్, బి.శ్రీనివాస్‌లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు వడ్డెపల్లి రాంచందర్, సోమారపు లావణ్య అరుణ్ కుమార్, రాపోలు కుసుమ కుమారి, మాతంగి రేణుక, మామిడి రాజేష్, దుబాసి లలిత మల్లేష్, బల్ల దేవేందర్, ఆరే దేవకర్ణ, పంచశీల, మిట్టపల్లి సతీష్, దేవిడ్ రాజ్, సాగి కిషన్ రావు, మంచికట్ల బిక్షపతి, మామిడి వీరేశం తదితరులున్నారు.

## ఆదమరిస్తే అంతే సంగతీ.....
### -ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణం జాతీయ రహదారి 63 ధర్మపురి రోడ్డు జగిత్యాల మధ్యలో మిషన్ కాంపౌండ్ నుండి డిగ్రీ కాలేజి వరకు రోడ్డు మధ్యలో కరెంటు స్థంభాల కోసం తవ్విన గుంతలు ఇనుప చువ్వలు అలాగే వదిలేయడం వలన రోడ్డుపై వెళ్లే ద్విచక్ర వాహనాలు అట్టి గుంతలో పడి ప్రమాదాల బారిన పడి ఆసుపత్రులు పాలవుతున్నారు.అంతే కాకుండా ద్విచక్ర వాహనాలు కార్ల టైర్లకు ఇనుప చువ్వలు గుచ్చుకొని టైర్లు దెబ్బతినడం జరుగుతుంది.సంబంధిత అధికారులు ప్రాణ నష్టం జరుగక ముందే ఇనుప చువ్వలు తొలగించి గుంతలు పూడ్చగలరని ప్రజలు కోరుతున్నారు.

## అఖిల పక్షం మహాధర్నా విజయవంతం

గోదావరిఖని, ప్రభాతవార్త.

కేంద్ర ప్రభుత్వ ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్రంలోని అన్ని కార్మిక సంఘాల ఐక్య కార్యచరణ పిలుపు మేరకు ఆగస్టు 9, 10 తేదీల్లో చేపట్టిన మహాధర్నా కార్యక్రమం మొదటి రోజు విజయవంతం అయ్యింది. పెద్దపల్లి, గోదావరిఖని కేంద్రాలుగా రెండు రోజుల కేంద్ర కార్మిక సంఘాల మహాధర్నాలో భాగంగా బుధవారం పెద్దపల్లి బస్టాండ్ ప్రాంగణంలో భారీ జన సమీకరణ మధ్య కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ జిల్లా అధ్యక్షుడు తోట వేణు రూపొందించిన బిజెపి-మోడీ ప్రభుత్వ వ్యతిరేక నినాదాల ప్లకార్డులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు కదారి సునీల్, ముత్యం రావు, తోకల రమేష్, నిమ్మకాయల ఏడుకొండలు, కుమారస్వామి, సత్యనారాయణ రెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## హర్ గర్ తిరంగ్ ఉత్సవాలకు జాతీయ జెండాలు సిద్ధం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం కోసం ప్రతి ఇంట్లో జెండా కార్యక్రమం కోసం తపాల శాఖ ఆధ్వర్యంలో మూడు రంగుల జాతీయ జెండాలను సిద్ధం చేశారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా అన్ని తపాలా కార్యాలయాల్లో జాతీయ జెండాలను విక్రయించనున్నట్లు సబ్ డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ అమరగాని మోహన్ తెలిపారు. రూ.25విలువ కలిగిన 20 నుంచి 30 అంగులాలు కలిగిన జాతీయ జెండాను జిల్లా పరిధిలోని అన్ని తపాలా కార్యాలయాల్లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. కార్యక్రమంలో పోస్టు మాస్టర్ రాజు, సిపిసి బ్రాంచ్ ఇన్‌ఛార్జి ఆంజనేయులు, డిపిఎం ప్రదీప్, ట్రెజరర్ రవి, మెయిల్ ఓవర్సీస్ కుమారస్వామి, తపాలా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## గృహలక్ష్మి పథకం దరఖాస్తుల గడువు పెంచాలి

కొడిమ్యాల,ప్రభాతవార్త :



గృహలక్ష్మి పథకం ధరఖాస్తుల గడువు పెంచాలని బిజెపి కొడిమ్యాల మండల అధ్యక్షులు రేకపల్లి రవీంధర్‌రెడ్డి బుధవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈనెల 8 నుండి 10 వరకు గడువు మూడు రోజులే గడువు విధించడం వలన లబ్దిదారులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.వైన్స్ టెండర్లకు 15 రోజులు గడువు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పథకానికి కూడా 15 రోజుల పైబడి పెంచి అర్హులైన ప్రతి ఒక్కరికి గృహలక్ష్మి పథకం అమలు చేయాలని కోరారు.

## తల్లి పాలు అమృతం లాంటివి

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



తల్లిపాలు అమృతం లాంటివని ఐసిడిఎస్ రూరల్ సూపర్వైజర్ లావణ్య అన్నారు.జగిత్యాల రూరల్ మండలం మోరపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల్లో బుధవారం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా పలు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ లావణ్య గర్భిణీలు,బాలింతలు తీసుకోవాల్సిన ఆహార,ఆరోగ్య జాగ్రత్తల గురించి వివరించారు.ప్రసవించిన గంటలోపు వచ్చే ముర్రుపాలను బిడ్డకు తప్పనిసరిగా పట్టించాలని సూచించారు.ముర్రుపాలు పట్టడం ద్వారా రోగనిరోధక శక్తి పెరిగి ఆరు నెలల వరకు బిడ్డకు వ్యాధులు రాకుండా రక్షిస్తుందన్నారు.ముర్రుపాలలో ఉన్న పోషకాంశాల గురించి తల్లులకు పూర్తి అవగాహన కల్పించారు.బిడ్డకు పాలకు పట్టేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.అనంతరం పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం,అన్నప్రసన్న,గర్భిణీలకు సీమంతం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు,సంకోజి పద్మారాణి,జమున,శైలజ,ఆశా కార్యకర్త,హేమలత,ఎస్ఎస్‌జి గ్రూప్ మహిళలు,ఆయాలు పాల్గొన్నారు.

## కొడిమ్యాల దేవాలయాలకు జలాభిషేకం

కొడిమ్యాల,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని తూర్పువాడ,పడమటివాడ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అన్ని దేవాలయాల హనుమాన్ దేవాలయం,శివాలయం,రామాలయం,వెంకటేశ్వర ఆలయం, సాయిబాబా ఆలయం,అయ్యప్ప టెంపుల్,పోచమ్మ, ఎల్లమ్మ, తదితర దేవాలయాల్లోని దేవుళ్లను,నవగ్రహాలకు,జలాభిషేకం చేసి,పూజలు చేశారు.వంటలు సమృద్ధిగా పండి దిగుబడి ఎక్కువ ఇయ్యాలని దేవుళ్లని కోరుకున్నారు.వర్షం పడిన,పడకున్న ఆనవాయితీ ప్రకారం జలాభిషేకం చేసినట్లు సంఘం పెద్ద మనుషులు తెలిపారు.ఈ కార్యక్రమంలో తూర్పువాడ,పడమటి వాడ రెడ్డి సంఘ అధ్యక్షులు సందిరెడ్డి లక్ష్మారెడ్డి,సింగిరెడ్డి కిషన్‌రెడ్డి,మండల రెడ్డి సంఘ అధ్యక్షులు గడ్డం మోహన్‌రెడ్డి,రెడ్డి సంఘ కార్యవర్గ ప్రతినిధులు పాశం కిషన్‌రెడ్డి,గడ్డం తిరుపతిరెడ్డి,బద్దం లచ్చిరెడ్డి,వేదుమల జితేందర్‌రెడ్డి,సామ సురేందర్‌రెడ్డి, సభ్యులు సంఘ పెద్దలు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## పూడూర్ సింగిల్ విండో వైస్‌చైర్మన్‌పై అవిశ్వాసం

కొడిమ్యాల,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని పూడూర్ వైస్‌చైర్మన్ సావనపల్లి రమేష్‌పై అవిశ్వాసం ప్రవేశపెట్టినట్లు డైరెక్టర్లు తెలిపారు.ఇందులో భాగంగా జగిత్యాల జిల్లా డిసిఓ రామానుజచారికి 12 మంది డైరెక్టర్ల సంతకాలతో కూడిన లెటర్‌ను అందజేశారు.వారు మాట్లాడుతూ సింగిల్ విండో పరిధిలోని వైస్‌చైర్మన్ రమేష్ అవకతవకలకు పాల్పడుతున్నాడని,సొంత ప్రయోజనాలకు పదవిని ఉపయోగించుకుంటున్నాడని ఆరోపించారు.

# ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు

### ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ప్రతి ఇంటికి ఎదో ఒక రూపంలో సంక్షేమ పథకాలు అందుతున్నాయని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ ఎల్‌జి గార్డెన్స్‌లో జగిత్యాల పట్టణ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని వచ్చే ఎన్నికల్లో అనుసరించాల్సిన విధానంపై కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.హాజరైన లైబ్రరీ చైర్మన్ డా.చంద్రశేఖర్‌గౌడ్.అనంతరం ప్రభుత్వ పథకాలను ఉద్దేశించి మాట్లాడుతూ

### జగిత్యాల పట్టణం 1000 కోట్లతో అభివృద్ధి

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత నూతన పురపాలక చట్టం తర్వాత ప్రతినెల పట్టణానికి నిధుల కేటాయింపు జరుగుతుందని,పట్టణంలో ప్రజల కోసం వైకుంఠ దామాలు, పార్కులు, ఓపెన్‌జిమ్‌లు,మార్కెట్లు నిర్మాణం, డివైడర్‌లు, రహదారులు,డ్రైనేజిలు,14 జోన్ల మార్పు, డంపింగ్ యార్డు,డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇలా అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయాలి.సేవ ద్వారానే ప్రజల్లో గుర్తింపు వస్తుందని అన్నారు.ప్రతిపక్షాలకు ఓట్లు అడిగే అర్హత లేదని,గతానికి ఇప్పటికీ ఉన్న తేడా ప్రజలు గమనిస్తున్నారన్నారు.ప్రతి కార్యకర్త బిఆర్‌ఎస్‌పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు.వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రి కెసిఆర్ హ్యాట్రిక్ విజయం సాధిస్తారని అన్నారు.ప్రతి ఇంటికి సంక్షేమం ప్రతి ముఖంలో ఆనందం అనే విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. బిజెపి,కాంగ్రెస్ చీకటి ఒప్పందం ప్రజలందరికీ తెలుసని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ముఖ్య నాయకులు, కౌన్సిలర్‌లు, కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేత

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మల్లాపూర్ మండలంలోని వెంపల్లి గ్రామానికి చెందిన జక్కని చిన్న భూమయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో రూ.10వేలను బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజనర్సయ్య, వార్డు మెంబర్ జహిందర్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్ ప్రభుత్వంలోనే అన్ని వర్గాల అభివృద్ధి

పెగడపల్లి, ప్రభాతవార్త :



బిఆర్‌ఎస్ ప్రభుత్వంలోనే అన్ని వర్గాలకు అభివృద్ధి పథకాలు అందిస్తున్నాయని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మండలంలోని నామాపూర్ గ్రామంలో ఎస్సారెస్పీ రూ. 5లక్షలతో ఎస్సారెస్పీ కెనాల్‌పై రోడ్డు బ్రిడ్జి నిర్మాణం, మ్యాకవెంకయ్యపల్లి గ్రామంలో రూ.33 లక్షలతో గ్రామ పంచాయతీ భవనం, సీసీ రోడ్లు సైడ్ డ్రైనేజీ, వైకుంఠదామం, రాజారాంపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం, సీసీ రోడ్లు, బీటి రోడ్లు, రెడ్డి కుల సంఘ భవనం రూ. కోటి రూపాయాలతో నిర్మాణాలకు, కీచులాటపల్లి గ్రామంలో రూ. కోటి రూపాయాలతో బీటి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన, పనులను ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ పథకం ప్రారంభించిన సకల జనుల కోసం, రైతాంగం కోసం ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల అధ్యక్షులు ఉప్పుగండ్ల నరేంధర్ రెడ్డి, నందగిరి, నంచర్ల సింగల్‌విండో చైర్మన్లు కర్ర భాస్కర్ రెడ్డి, మంత్రి వేణుగోపాల్, వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ రాజు అంజనేయులు, సర్పంచ్‌లు ఇనుగండ్ల కరుణాకర్ రెడ్డి, ఇనుగండ్ల లక్ష్మీ మోహన్‌రెడ్డి, సాయిని సత్తమ్మ,బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న, నాయకులు గోలి సురేంధర్ రెడ్డి, ఇరుగురాల ఆనందం, సాయిని రవి, బాలసాని శ్రీనివాస్, వెల్మ సత్యనారయణ రెడ్డి, కొమురెల్లి, మడిగల తిరుపతి, రమణాకర్, షేక్ షఖీల్, సోల్లేటి సంతోష్, రాజశేఖర్ గౌడ్, పెద్ది సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వరం సంపద వనాలు

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

ప్రకృతి వరం సంపద వనాలని అదనపు కలెక్టర్ దివాకర్ తెలిపారు. బుధవారం మెట్‌పల్లి మండలంలోని వెల్లుల్ల, రామలచ్చక్కపేట గ్రామాలలో ఎంపిపి మారు సాయిరెడ్డితో కలిసి పర్యటించారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సంపద వనాలను పరిశీలించి వాటి వివరాలను అడిగి తెలుసుకుని వారు చేస్తున్న పనితీరు పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామలచ్చక్కపేటలోని సంపద వనంలో పూర్తి స్థాయిలో మొక్కలు నాటి మిగిలిన పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. నాటిన మొక్కలు ఎండి పోకుండా చుట్టూ పినిషింగ్ ఏర్పాటు చేసి ప్రతిరోజు నీరు పట్టాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట సర్పంచ్ గూడూరు రజిని తిరుపతి, మ్యాకల నరేష్, ఉపసర్పంచ్‌లు క్యాతం లింగారెడ్డి, డిఆర్డీఒ, పిడి లక్ష్మినారాయణ, ఎంపిడిఒ భీమేష్‌రెడ్డి, ఎంపిఒ మహేశ్వర్‌రెడ్డి, ఎపిఒ తిరుపతిరావు, కార్యదర్శులు ఆశోక్‌గౌడ్, వినిత, సోని, కారోబార్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రొసిడింగ్ కాపీని అందజేసిన బిజెపి నాయకులు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



పట్టణంలోని 1వ వార్డు శివాజీ నగర్‌లో మున్నూరుకాపు సంఘం భవనానికి నిజామాబాద్ ఎంపి అర్వింద్ ధర్మపురి నిధుల నుండి మంజూరు చేసిన రూ.3లక్షల ప్రొసిడింగ్ కాపీని బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్ ఆధ్వర్యంలో సంఘ నాయకులకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు, సభుయలు ఎంపి అర్వింద్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ చెట్లపలి్ల సుఖేందర్‌గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాంబారి ప్రభాకర్, నియోజకవర్గ నాయకులు జెఎన్.సునీత వెంకట్, నాయకులు గుంటుక సదాశివ్, ఓంకారి అంజయ్య, మార్గం మారుతి, అరిగెల రాకేష్, లక్ష్మణ్, సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యువజన కాంగ్రెస్ 63వ ఆవిర్భావ దినోత్సవం

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

యువజన కాంగ్రెస్ 63వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనరెడ్డి ఆదేశానుసారం పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయ ఆవరణలో యువజన కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్, మండలాధ్యక్షుడు అల్లూరి సురేంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో జెండాను బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం, మండలాధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు అందె మారుతి, కాంగ్రెస్ మైనార్టీ టౌన్ అధ్యక్షుడు ఎండి మోకీం, ఎస్సి సెల్ టౌన్ అధ్యక్షుడు దాసరి నరేష్, మత్స్య శాఖ రాష్ట్ర నాయకులు ఏళ్ళ నరేష్, ఆశోక్, దీక్షిత్, ఆసతి శివ, ఆసతి గౌతమ్, శ్రావణ్, అభి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### మల్లాపూర్‌లో...

యువజన కాంగ్రెస్ 63వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనరెడ్డి ఆదేశానుసారం మల్లాపూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పోతు శేఖర్ జెండాను బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు పుంద్ర శ్రీనివాస్‌రెడ్డి, మరిపెల్లి మల్లయ్య సత్తమ్మ, ఎంపిటిసి బాలసాని ప్రణయ్‌గౌడ్, నాయకులు నాగార్జున, బాజోజి సత్యనారాయణ, కాసారపు రాజుగౌడ్, నరేష్, అర్జున్, గంగారెడ్డి, భూక్య భూమేష్, రాజేంధర్, మగ్గిడి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక సంఘాల ధర్నా

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ పట్టణంలోని పలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం మహాధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కార్మికులు మున్సిపల్ కార్యాలయం నుండి ఆర్డీఒ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్ళి ఆర్డీఒ కార్యాలయంలో ఆధికారికి వినతి పత్రం అందజేశారు. ఈమేరకు వారు మాట్లాడుతూ 44 లేబర్ కోడ్‌లను తీసేసి నాలుగు కోడ్లను మాత్రమే తీసుకొచ్చారాని వాటిని వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేయవద్దని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## మొక్కలు నాటి దశాబ్ది ఉత్సవాలలో పాల్గొనాలి

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలంలోని ప్రతి గ్రామంలో 75 మొక్కలు నాటి దశాబ్ధి ఉత్సవాల కార్యక్రమంలో పాల్గొనాలని నెహ్రూ యువ కేంద్రం కో ఆర్డినేటర్ రాంబాబు అన్నారు. మేరి మిట్టి మేరి దేశ్ 75వ దశాబ్ధి ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా బుధవారం నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో చల్లూరు గ్రామంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రతి గ్రామంలో 75 మొక్కలు నాటి, వాటి సంరక్షణ ప్రతి పౌరుడి పై ఆధారపడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీనివాస్, సర్పంచ్ జ్యోతి, రమేష్, ఏపిఓ స్వామితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

మల్యాల, ప్రభాత వార్త:

జాతీయ కాంగ్రెస్ పార్టీకి అనుబంధ యువజన కాంగ్రెస్ 63వ ఆవిర్భావ దినోత్సవం బుధవారం మల్యాల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బ్లాక్ చౌరస్తాలోని సోనియమ్మ గుడి వద్ద కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ ను కత్తిరించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు వెల్మ లక్ష్మారెడ్డి, ముత్యంపేట మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ముత్యం శంకర్, కార్యదర్శి మోహన్, నాయకులు సతీష్ రెడ్డి, కృష్ణారెడ్డి, పట్టణ శాఖ అధ్యక్షులు కటకం వినయ్, నాయకులు మర్రి లక్ష్మణ్, చిట్టిపల్లి నరేష్, కొత్తకొండ శ్రీనివాస్, చెవుల మద్ది శ్రీనివాస్, ఎండి. ఇమామ్, మల్లేశం, కిషన్ రెడ్డి, అరుణ్, గడ్డం శ్రీనివాస్, శ్రీకాంత్, ముద్దం శ్రీనివాస్, శ్రావణ్, గంగాధర్, గౌతం, త్రిశూల్ పాల్గొన్నారు.

## గృహలక్ష్మి పథకానికి గడువు పెంచాలి

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

గృహలక్ష్మి పథకం దరఖాస్తు తుది గడువును పొడగించాలని కాంగ్రెస్ పార్లమెంట్ కో ఆర్డినేటర్ గోరుమంతుల ప్రవీన్‌కుమార్ రాష్ట్ర ప్రభుత్వంను డిమాండ్ చేశారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ఇచ్చిన మాట ఏంటి ఇప్పుడు చేస్తున్నదేంటి...సిఎం కెసిఆర్ ఎని న్నికలప్పుడు ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇల్లు కట్టిస్తానని ఒక బెడ్ రూం సరిపోదు డబుల్ బెడ్ రూం ఇల్లు కట్టిస్తానని ఓట్లు వేయించుకుని మోసం చేశారాన్నారు. తొంబై శాతానికి పైగా ప్రజలు పక్కా ఇల్లు లేక ఇంకా ఎదురుచూస్తున్నారాని కాని ఇప్పుడు ఎన్నికలు దగ్గరపడుతున్నాయని ముందు ఆలోచనతో గృహలక్ష్మి పథకం పేరుతో దరఖాస్తు చేసుకోవాలని ఆగష్టు 10వ తేదిని తుది గడువు అని ప్రకటించి ప్రభుత్వం ప్రజలను అయోమయానికి గురి చేస్తుందన్నారు.

## పద్మశాలి ఆత్మగౌరవ సభకు తరలిరావాలి

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

ఈనెల 13న ఆదివారం కోరుట్ల పట్టణంలో నిర్వహించనున్న పద్మశాలి ఆత్మగౌరవ సభకు రాష్ట్రంలోని పద్మశాలీలు ఆధిక సంఖ్యలో తరలివచ్చి విజయ వంతం చేయాలని పద్మశాలి సంఘ రాష్ట్ర నాయకుడు సాంబారి ప్రభాకర్ పిలుపునిచ్చారు. బుధవారం పట్ణంలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిజామాబాద్, కరీంనగర్, జగిత్యాల జిల్లాలోని ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం ఏర్పాటు చేయనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.

## మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్ పారిశుధ్య కార్మికులను ఆదేశించారు. బుధవారం పట్టణంలోని పలు వార్డులలో ఉదయం పారిశుధ్య పనులను కమీషనర్ పర్యవేక్షించారు. ఈమేరకు కమీషనర్ మాట్లాడుతూ మురికి కాలువలలో, రోడ్లపై ప్రజలు చెత్త పారవేయరాదని ఆయా వార్డులకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని సూచించారు. అలాగే దోమలు వ్యాప్తి చెందకుండా డ్రైనేజి కాలువలలో బ్లీచింగ్ పౌడర్ వేయించాలని, పాగింగ్ చేయించాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటరి ఇన్స్‌పెక్టర్ రత్నాకర్, ముజీబ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్విట్ ఇండియా దినోత్సవం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



దేశ సమైక్యతను చాటుతు భారత్ జోడో యాత్ర అనే నినాదంతో రాహుల్ గాంధి యాత్ర నిర్వహించడం జరిగిందని అన్నారు. బుధవారం క్విట్ఇండియా దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ కార్యాలయం ఎదుట జాతీయ జెండాను జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అది శ్రీనివాస్ ఎగురవేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ బ్రిటిష్ ప్రభుత్వానికి దేశం నుండి తరిమి కొట్టిన అనంతరం 1947లో స్వాతంత్రం లభించంగా నాటి నుండి దేశంలో అన్ని మతాల వర్గాల వారు కలిసి సామరస్యంగా జీవిస్తుండం జరిగిందన్నారు. నేడు కులల మధ్య చిచ్చు పెట్టి మతం పేరుతో ప్రజలను విడగోట్టి దేశ ఐకమత్యాన్ని దెబ్బ తీయడానికి విధానాన్ని వ్యతిరేకిస్తు నాయకులు రాహుల్ గాంధి దేశ సమైక్యతను చాటుతూ భారత్ జోడో యాత్ర అనే నినాదంతో ప్రజల సమస్యలను తెలుసుకోవడం జరిగిందని అన్నారు. మతతత్వ శక్తులను అంతమోందిచాడానికి క్విట్ ఇండియా ఉద్యమ సూర్పితో పని చేయాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు నాగుల సత్యనారయణ, జిల్లా ఎస్ సెల్ అధ్యక్షుడు ఆకునూరి బాల్ రాజ్, కాముని వనిత, సంగీతం శ్రీనాథ్, బ్లాక్ అధ్యక్షుడు సూర దేవరాజ్, మాజి మున్సిపల్ కౌన్సిలర్ స్వరూప, వెంకటస్వామి, ప్రవిణ్, రామస్వామి, మధుకర్, శేఖర్, అభినయ్, శ్యామ్, అకేని సత్తిష్, భాను, శ్రీనివాస్ పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పార్టీ పాలనలోనే అన్ని వర్గాల అభివృద్ధి

కోనరావుపేట, ప్రభాతవార్త



కాంగ్రెస్ పాలనలోనే అన్ని వర్గాలు అభివృద్ధి చెందాయని కాంగ్రెస్ యూత్ అసెంబ్లీ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్ అన్నారు. బుధవారం కోనరావుపేట మండల కేంద్రంలో 63వ యువజన కాంగ్రెస్ ఆవిర్బావ దినోత్సవ వేడుకలను ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా యూత్ కాంగ్రెస్ పార్టీ కీలకంగా వ్యవహరించాలన్నారు. యూత్ సభ్యులు పార్టీ గెలుపొందేలా శాయశక్తుల కృషి చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పాలనలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు జరుపుకున్నారు. మండల యూత్ అధ్యక్షుడు నాగేండ్ల భూమేష్ రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండలాధ్యక్షుడు ఫిరోజ్ పాషా, రవీందర్‌రెడ్డి, మనోహన్, బండి పాల్, పాకాల వినియ్, నరేష్, అనిల్, సిద్దు తదితరులు ఉన్నారు.

## కేసీఆర్, కేటిఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



రాజన్న సిరిసిల్ల జిల్లా రేషన్ డిల్లర్ సంఘం అధ్వర్యంలో కేసిఆర్ కేటిఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం జిల్లా అధ్యక్షుడు హన్మండ్లు బుధవారం అంబేద్కర్ చౌరాస్తాలో నిర్వహించారు. ఈ సందర్భంగా డిల్లర్ సంఘం అధ్యక్షుడు మాట్లాడుతూ డిల్లర కమిషన్ పెంచడంతో చాల సంతోషం అని అన్నారు. కరనో సమయంలో చనిపోయిన డిలర్ల కుటుంబానికి ఇవ్వడం పై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడు శ్రీనివాస్, కోనరావుపేట డిలరు ప్రసాద్, మాదవి, విజయ, తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ విధానం రద్దు చేసి పర్మినెంట్ చేయాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిక విధానాలను ప్రతిఘ టించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు అన్నారు. బుధవారం కేంద్ర వ్యతిరేక విధానంపై మహాపడావ్‌లో సంద ర్భంగా అంబేద్కర్ చౌర స్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను సవరించి 4కోడ్‌లుగా విభజించి కార్మికులకు ఉన్న హక్కులను లేకుండా పెట్టుబడి దారులకు కార్పోరేట్ శక్తులకు దేశ పౌరలను బానిసలను చేసే విధంగా రుపోదించడం జరిగిందని అన్నారు. పవర్‌లూం, భవన నిర్మాణాం హామాలి లాంటి అన్ని రకాల కూలీలు ప్రభుత్వ విధానలతో జీవనాలు ఇబ్బందికరంగా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సామల మల్లేశం, రమేష్, రవి, అనసూర్య, మమత, తదితరులు పాల్గొన్నారు.

## తహాశీల్దార్‌గా బి.రాజేశ్వరీ బాధ్యత స్వీకరణ

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం తహాశీల్దార్‌గా బి.రాజేశ్వరీ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహాశీల్దార్‌గా విధులు నిర్వర్తించిన కె.వరంధన్ బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో హన్మకొండ నుంచి బి.రాజేశ్వరీని ముత్తారం తహాశీల్దార్‌గా బదిలీ చేశారు. ఈ మేరకు ఆమె బాధ్యతలను చేపట్టారు. నూతనంగా బాధ్యతలను స్వీకరించిన తహాశీల్దార్ బి.రాజేశ్వరీని రెవెన్యూ అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి, పూలబొకే అందజేసి స్వాగతం పలికారు.

## మాజీ సర్పంచుల సమస్యలు పరిష్కరించాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



గ్రామలలో గ్రామ పంచాయితి సర్పంచులుగా సేవలు అందించిన వారికి ప్రభుత్వం గుర్తించి పించిన్ విధానం అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మాజి సర్పంచుల నిరవదిక సమ్మె బుధవారం రెండవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్ల అధ్యక్షుడు అది శ్రీనివాస్ సంఘీబావం తెలిపారు. అనంతరం అది శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామలలో అభివృద్ధి కోసం నిధులు ముంజురులో జ్యాపం అయిన సోంత నిధులతో అభివృద్ధి చేశారని అన్నారు. విరికి ప్రభుత్వం గుర్తించి హెల్త్‌కార్డు, పించన్ వంటి అందించాలని అన్నారు. సర్పంచుల సమస్య ప్రభుత్వనికి చిన్న దే అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి నాయకులు నాగుల సత్యనారయణ, సూర దేవరాజ్, మాజి సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో సమస్యలను పరిష్కరించాలని బుధవారం పెద్దపల్లి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌ను కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఎన్టీపీసీ కాంట్రాక్టు కార్మికులకు సంబంధించిన సమస్యలను ఆయనకు వివరించి, పరిష్కరించేందుకు చొరవ చూపాలని కోరారు. 23వ డివిజన్‌లో వరద ముంపునకు గురైన బాధిత కుటుంబాలకు లక్ష రూపాయల పరిహారం అందించాలని విజ్ఞప్తి చేశారు. 3వ డివిజన్ న్యూపోరట్‌పల్లి ఎప్పుడూ వరద ముంపునకు గురవుతుందని, వరద ముంపునకు గురైన ఎస్సీ, ఎస్టీ గృహ సముదాయాలకు పక్కా ఇండ్లు నిర్మించాలని ఈ వినతి ద్వారా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, కలెక్టర్ సానుకూలంగా స్పందించారని మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ తెలిపారు.

## కొనోకార్పస్ చెట్లతో ప్రజల ప్రాణాలకు ముప్పు

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం నగర పరిధిలో డివైడర్ల మధ్య పెంచిన కొనోకార్పస్ చెట్లతో ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ అన్నారు. ఈ మేరకు నగర పాలక సంస్థ పరిధిలో డివైడర్ల మధ్యలో పెంచిన కొనోకార్పస్ చెట్లను బుధవారం ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ బృందం నాయకులు పరిశీలించారు. అనంతరం నగరంలోని కొనోకార్పస్ చెట్లను తొలగించాలని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అసిస్టెంట్ ఇంజనీర్, రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్‌కు వారు వినతి పత్రాన్ని సమర్పించారు., ఈ సందర్భంగా దినేష్ మాట్లాడుతూ నగర పాలక సంస్థ పరిధిలోని డివైడర్ల మధ్యలో, కొన్ని ప్రాంతాల్లో వాటి పక్కన ప్రమాదకరమైన కొనోకార్పస్ చెట్లను ఎలాంటి ప్రమాదం జరగక ముందే తొలగించాలని, పర్యావరణానికి, మానవ జీవకోటి మనుగడకు ప్రమాదకరంగా మారిన కొనోకార్పస్ చెట్లను సమూలంగా తొలగించాలని ఈ సందర్భంగా వారు అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ఉపాధ్యక్షులు రేణికుంట్ల నరేంద్ర, హనుమండ్ల వెంకటేష్, అనిల్ కుమార్ తదితరులున్నారు.

## నేడు మంథనిలో మిద్దె రాములు జయంతి ఉత్సవాలు

రామగిరి-ప్రభాతవార్త



తెలంగాణ ఒగ్గు కథ కళారూపానికి వన్నెతెచ్చిన జాతీయ అంతర్జాతీయ ఒగ్గు కథ కళాకారులు మిద్దె రాములు 83వ జయంతి ఉత్సవాల సంధర్భంగాపుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆద్వర్యంలో మంథని లో గురువారం నిర్వహించే ఉత్సవాలను విజయవంతం చేయగలరని ప్రముఖ ఒగ్గు కథ కళాకారులు కోండ్ర వెంకన్న గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు, మిద్దె రాములు గారి ఆశయాలను కొనసాగిస్తూ వారి కళను కొనసాగిస్తున్న మిద్దె రాములు శిష్యులకు స్మారక పురస్కారంతో పాటు ఘనంగా సన్మానం చేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథితులుగా పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్, మంథని మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ మరియు పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు హాజరు కానున్నారని తెలిపారు. ఈ ఉత్సవాలకు మంథని నియోజకవర్గంలోని కవులు, కళాకారులు, ప్రజాప్రతినిదులు పాల్గొనాలని కోరారు.

## మోరంచపల్లి బాధిత కుటుంబాలకు ప్రగతి పాఠశాల విద్యార్థుల చేయూత

రామగిరి-ప్రభాతవార్త




ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం, బాధిత కుటుంబాలకు అండగా నిలిచి ఆర్థిక సహాయం చేయడం ప్రగతి పాఠశాల విద్యార్థులకు వెన్నెతో పెట్టిన విద్యలాంటిది. ఈ సంధర్భంలో బాగంగా గత వారం రోజుల క్రితం అకాల వర్షం కారణంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మోరంచపల్లి గ్రామం మొత్తం కూడా వరదలో కొట్టుకుపోవడం జరిగింది. ఆ గ్రామంలో నివాసం ఉన్నటువంటి ప్రజల యొక్క ఇండ్లు, పశువులు, పంట పొలాలు మొత్తం కూడా వరదలో కొట్టుకుపోవడంతో వారికి తీవ్ర నష్టం కలిగింది. ఈ సంధర్భంగా ఆపదలో ఉన్న వారికి అండగా నిలుద్దాం ఆదుకుందాం అనే బావనతో పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సెంటినరికాలనీలోని ప్రగతి పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులు తమ ఇంటివద్ద నుండి తలా పిరికెడు బియ్యం-పదిమందికి పట్టెడన్నం అన్న కాన్సెప్ట్ తో దాదాపు పది క్వింటాళ్ళ బియ్యాన్ని సేకరించారు. గోప్ప ఆలోచన వచ్చిన విద్యార్థులను వారికి సహకరించిన తల్లిదండ్రులను అదేవిధంగా విద్యార్థుల్లో సేవా భావనను పెంపోందించిన విషయంలో ఉపాద్యాయుల కృషిని అభినందిస్తూ రామగిరి మండల ఎంఈఓ సంపత్‌రావు, టిబిజికెఎస్ జనరల్ సెక్రెటరి మిరియాల రాజిరెడ్డి, కల్వచర్ల సర్పంచ్ గంట పద్మ వారిని ప్రశంసించారు. సేకరించిన పది క్వింటాళ్ళ బియ్యాన్ని మోరంచపల్లి గ్రామానికి పంపించడం జరుగుతుందని ప్రగతి పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి తెలిపారు.

## అనాధ అమ్మాయికి బాసటగా నిలిచిన నేతకాని కుల సంఘం

ఎండపల్లి, ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల అంబారిపేట్ గ్రామా నికి చెందిన జైన దివ్యకు కొద్దిరోజుల క్రితం తండ్రి మరణిం చగా ఇటీవల కాలంలో తల్లి అనారోగ్యంతో మరణిం చింది. ఇంటి పెద్ద దిక్కు కోల్పోయిన దివ్యకి అంబారి పేట్ నేతకాని కులం రూ.10900/- ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చెరుక కేశవ్, గ్రామ అధ్యక్షుడు బోర్లకుంట రాజయ్య, మెతే సత్యం, దూట మల్లేషం, దూటా సత్యం, సోనారికారి కిరణ్, గొల్ల శంకరయ్య పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ తహాశీల్దార్‌గా మధుసూదన్ రెడ్డి

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

సుల్తానాబాద్ తహాశీల్దార్‌గా బి.మధుసూదన్ రెడ్డి రాజన్న సిరిసిల్ల నుంచి సుల్తానాబాద్‌కు బదిలీ అయ్యారు. ఇటీవల వారం రోజుల క్రితం అంబటి రజిత సుల్తానాబాద్‌కు బదిలీ కాగా, వారం గడవక ముందే మళ్లీ ధర్మారంకు బదిలీ జరిగింది.

# తెల్లరేషన్ కార్డుదారులందరికీ భీమా కల్పించాలి

ప్రభుత్వానికి మత్స్యకారులకు మధ్య దళారులను తొలగించాలి

చేపపిల్లల పెంపకం కోసం నేరుగా మత్స్యకారులకే నగదు అందజేయాలి

శాసనమండలిలో మత్స్యకారులను ఆదుకోవాలని చర్చలేవనెత్తిన ఎమ్మెల్సీ

ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి అభిమానంతో చేపలు అందజేసి

శాలువాతో సన్మానించిన మత్స్యకారులు



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెల్లరేషన్ కార్డుదారులందరికీ భీమా కల్పించాలని,ప్రభుత్వానికి మత్స్యకారులకు మధ్య దళారులను తొలగించాలని,చేప పిల్లల పెంపకం కోసం నేరుగా మత్స్యకారులకే నగదు అందజేయాలని,మత్స్యకారులను ఆదుకోవాలని కోరుతూ శాసనమండలిలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కోరారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో బుధవారం మత్స్యకారులు పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని మత్స్యకారులు కలిసి అభిమానంతో చేపలు అందజేసి,శాలువాతో సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ కులవృత్తులు ప్రోత్సహించాలని స్వయం ప్రతిపత్తి కల్పించాలని సహకార సంఘాలు ఏర్పాటు చేశామన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో వేలం పద్దతి రద్దు చేసి,మత్స్య కార్మికులకు చెరువులు,చేపలు ఆరోగ్యానికి మేలు చేస్తాయని,మత్స్యకారులు సమస్యల పరిష్కారం కోసం శాసన మండలిలో మాట్లాడి ప్రభుత్వాన్ని ఒప్పించగలగాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.ఇటీవల వరదలకు నష్టపోయారని,వరదలకు చెరువుల మత్తళ్లు దుముకడంతో చేపలు కిందికి వెళ్లి పోవడంతో టమాటా రూ.200లకు కిలో అయితే చేపలు రూ.100 కిలోకు అమ్ముకున్నారని శాసన మండలిలో మాట్లాడినట్లు తెలిపారు.రోళ్లవాగు ప్రాజెక్టుకు గండిపడి కోట్లాది విలువైన చేపలు కొట్టుకుపోయాయని, వందలాది మంది మత్స్య కార్మికులు ఉపాధి కోల్పోయారన్నారు.పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు తోపారపు రవీందర్,గోవిందారం మత్స్య పారిశ్రామిక సహకర సంఘం అధ్యక్షుడు తోకల నర్సయ్య,వసునూరు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు ప్రభాకర్,రాయికల్ మండలం మత్స్య శాఖ విభాగం అధ్యక్షుడు పల్లికొండ రమేష్,బీర్‌పూర్ మండల కాంగ్రెస్ మత్స్య శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్,వెల్గటూర్ మత్స్య శాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్,చెర్ల కొండాపూర్ గ్రామ అధ్యక్షుడు రాజేందర్,రాజేశం,శ్రీహరి,శివ,ఎలుకబావి వాడ గంగపుత్ర సంఘం అధ్యక్షుడు కండ్లపెల్లి రాజయ్య, భీమయ్య, కిరణ్, ఉమ్మడి కరీంనగర్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా డైరెక్టర్ వెంపేట గంగాధర్ పాల్గొన్నారు.

## మహిళా కాంగ్రెస్
# రాష్ట్ర కార్యదర్శిగా శోభారాణి

- ఉత్తర్వులు జారీచేసిన రాష్ట్ర అధ్యక్షురాలు సునీతరావు



**జగిత్యాల బ్యూరోప్రభాతవార్త :** మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా తాటిపర్తి శోభారాణిని నియమించామని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతరావు తెలిపారు.మహిళా కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు పాటుపడాలని శోభారాణికి ఆమె సూచించారు.ఈ మేరకు సునీతరావు ఉత్వర్వులు జారీచేశారు.జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం బతికెపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ తాటిపర్తి శోభారాణి కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పాల్గొంటూ పార్టీ పటిష్టతకు కృషి చేస్తున్న నేపథ్యంలో ఆమెను ఈ పదవిలో నియమించినట్లు సునీతరావు తెలిపారు.శోభారాణి 1995లో పెగడపల్లి జెడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసి గెలుపొందారు.2019లో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బతికెపల్లి సర్పంచ్‌గా శోభారాణి గెలుపొందారు.కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కార్యక్రమాల్లో శోభారాణి చురుకుగా పాల్గొంటూ జగిత్యాల జిల్లాలో పార్టీ అభివృద్ధికి పాటుపడుతున్న క్రమంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కమిటీలో స్థానం కల్పించారు.ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ నాపై నమ్మకంతో అప్పజెప్పిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని అలాగే మహిళా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.శోభారాణి నియామకం పట్ల పలువురు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్,మహిళా,యూత్ కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## ఆహార ధాన్యాల సరఫరాలో ఎఫ్‌సిఐ అగ్రగామి

- విపత్కర పరిస్థితుల్లో ధాన్యం పంపిణీకి సిద్ధం - పెద్దపల్లి డిపో మేనేజర్ చంద్రమోహన్



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** ఆహార ధాన్యాల సరఫరాలో దేశంలో ఎఫ్‌సిఐ అగ్రగామిగా నిలిచిందని ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పెద్దపల్లి డిపో మెనేజర్ ఎ.చంద్రమోహన్ తెలిపారు. దేశంలో ఎఫ్‌సిఐ పాత్రపై గోదాముల వద్ద బుధవారం అవగాహన సమావేశం నిర్వహించారు. దేశంలో ఎఫ్‌సిఐ గోదాముల్లో ఉన్న నిల్వలను లోటు ఏర్పడే రాష్ట్రాలకు తక్షణమే సరఫరా చేసి ఆహార కొరతను తీర్చడంలో ఎఫ్‌సిఐ పాత్ర పోషిస్తుందని వివరించారు. నిర్దేశిత లక్ష్యం మేరకు సేకరించి ధాన్యం ఎఫ్‌సిఐ గోదాముల్లో నిల్వ ఉంటాయని పేర్కొన్నారు. కరోనా లాంటి ఆపత్కాలంలో ఆహార కొరతను ఎఫ్‌సిఐ అధిగమించిందని అన్నారు. పెద్దపల్లిలో 1974లో 16,617 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గోదాములు స్థాపించబడ్డాయని తెలిపారు. సుల్తానాబాద్, పెద్దపల్లి ప్రాంతాల రైతుల నుంచి మద్దతు ధరకు సిఎంఆర్ ద్వారా ధాన్యం సేకరణ చేస్తున్నట్లు వెల్లడించారు. పోషకాహార లోపాలను అధిగమించేందుకు పోర్టిఫైడ్ రైస్ సరఫరా జరుగుతోందని తెలిపారు. పిల్లలు, పెద్దలు ఎదుర్కొంటున్న పోషకాహార లోపం వల్ల అనారోగ్యాల పాలు కాకుండా పోషకాలు, విటమిన్లతో కూడిన ఫోర్టిఫైడ్ రైస్ ఎఫ్‌సిఐ ద్వారా పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు సఱపరా చేస్తున్నట్లు తెలిపారు. ఎల్లప్పుడూ ప్రజలకు అవసరమైన ఆహార ధాన్యాలు సరఫరా చేయడంలో ఎన్నో సవాళ్లు ఎదురైనా ఎదురొడ్డి ఎఫ్‌సిఐ సింహ భాగంలో నిలిచిందని తెలిపారు. అనంతరం బియ్యం సేకరణ, నాణ్యతా ప్రమాణాలు, ల్యాబ్ నిర్వహణ తదితర అంశాలపై వివరించారు. కార్యక్రమంలో నాణ్యతా విభాగం అధికారులు ఎం.మురారీ, వెంకటేశ్వర్లు, అనిల్‌కుమార్, దిలీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దూకుడు రాజకీయం

- మాజీ కౌన్సిలర్ల, రాజకీయ నాయకుల దావతులు - పార్టీ ఫిరాయింపులకు వేలాయె

**సిరిసిల్ల, ప్రభాతవార్త :** రాజన్న సిరిసిల్ల జిల్లాలో రాజకీయాలు రోజురోజుకు రంగులు మారుతున్నాయి. అటు పార్టీ లేదంటే ఇటు పార్టీలో ఇక్కడి నేతల తీరు కనిపిస్తున్నది. నిన్నటి వరకు ఓ పార్టీలో ఉంటూ పార్టీ మారగానే ఎదుటి పార్టీలపై దుమ్మెత్తి పోసిన నేతలు మరుసటిరోజే ఆకస్మికంగా తాము కొనసాగుతున్న పార్టీని వీడి మరో పార్టీలో చేరుతుండడమే కాకుండా తాము ఇన్ని రోజులు కొనసాగిన పార్టీ నాయకులను టార్గెట్ చేస్తుండడం ఆసక్తిని కలిగిస్తుంది. సిరిసిల్ల పట్టణంలో పాత, కొత్త మాజీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు స్నేహితుల దినోత్సవం రోజు ఒకచోట కలుసుకున్నారు. ఒక మాజీ కౌన్సిలర్ ఇంట్లో మాజీ కౌన్సిలర్లు సుమారు 25 మంది కలవడం సిరిసిల్ల పట్టణంలో రాజకీయ చర్చకు దారితీసింది. సిరిసిల్లలో అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు ఏ కార్యక్రమం జరిగినా మమ్మల్ని పిలవడం లేదంటూ, చిన్నచూపుగా చూస్తూ, ఏ ప్రోగ్రాం గల్లీలో, పట్టణంలో జరిగినా సరైన ప్రాధాన్యత వీరికి ఇవ్వలేరని, పిలుస్తాలేరని తెలుస్తుంది. దీంతో అధికారంలో ఉన్న పార్టీ, అధిష్ఠానంపైన అసంతృప్తితో ఉన్న నాయకులను అందరినీ స్నేహితుల దినోత్సవం పేరిట రాజకీయ నాయకులు అందరూ ఒకచోట కలుసుకున్నారు. రాష్ట్రంలో అసెంబ్లీకి ఎన్నికలు దగ్గర పడుతుండడంతో ఈ రాజకీయ దావత్ జరగడం దేనికి సంకేతం… గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో టిడిపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు అధికారంలో ఉన్నప్పుడు ఉన్న కాంగ్రెస్, టిడిపి కౌన్సిలర్లే ఇప ఉపడు అధికారంలో ఉన్న పార్టీలో కొందరు బిఆర్ఎస్ కౌన్సిలర్లుగా, ప్రజాప్రతినిధులుగా కొనసాగుతున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇలా గోడ దూకుడు రాజకీయం చాపకింద నీరులా విస్తరిస్తుంది. ఏ పార్టీ నాయకుడు చివరి వరకు ఏ పార్టీలో కొనసాగుతారోనని అంశం ఎవరికి అంతు చిక్కడం లేదంటున్న రాజకీయ విమర్శకులు. అయితే రాజకీయ నాయకులు తమ పార్టీలోని అసంతృప్తి నాయకులతో చర్చలు జరిపిన ఫలితం లేకుండా పోతుంది. ఇలా ఎన్నిసార్లు రాజకీయ చర్చలు జరిగినా వాటిని పక్కన పెట్టి కొంతమంది పార్టీ ఫిరాయింపులకు తెరలేపుతుండగా, మరికొంతమంది వేచి చూసే ధోరణి కొనసాగిస్తున్నారని తెలుస్తుంది. సిరిసిల్ల నియోజకవర్గంలో మంత్రి కేటీఆర్‌కి కాంగ్రెస్ అభ్యర్థి కేకే మహేందర్‌రెడ్డి గట్టి పోటీనిచ్చే విధంగా కనిపిస్తుంది. సిరిసిల్ల నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటన చేస్తున్నాడు. అధికార పార్టీలో ఉన్న అసంతృప్తి నాయకులను చేరదీస్తున్నట్లు తెలుస్తుంది. ఈ అసెంబ్లీ ఎన్నికల రాజకీయం ఏ విధంగా మలుపు తిరుగుతుందో తెలియాలంటే ఈ అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ వేసే వరకు ఏ రాజకీయ నాయకుడు ఏ పార్టీలో ఉంటాడో వేచి చూడాల్సిందే.

## అంతర్ రాష్ట్ర సైబర్ నిందితుల అరెస్ట్

**వేములవాడటౌన్, ప్రభాతవార్త :** విలాసవంతమైన జీవితాల కోసం సైబర్ నేరాలకు పాల్పడుతున్న అంతర్‌రాష్ట్ర సైబర్ నిందితులను అరెస్ట్ చేసినట్లు వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారి తెలిపారు. బుధవారం వేములవాడ సబ్ డివిజన్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో డీఎస్పీ వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ రాజస్థాన్ రాష్ట్రంలోని రామిడి పట్టణం సవాయి జిల్లాకు చెందిన రాంరేష్ కుమార్ అనే వ్యక్తి బిఏ కంప్యూటర్స్ చదివి ఆన్లైన్ ద్వారా అమాయక ప్రజలను ఏవిధంగా మోసం చేయాలో నేర్చుకుని ప్రజలను మోసం చేస్తూ విలాసవంతమైన జీవితాన్ని గడపాలనుకున్నాడు. ఇలా అతను చాలా మందికి ఆన్లైన్ మోసాల గురించి నేర్పించగా వారు మోసం చేసి సంపాదించిన డబ్బులో రాంరేష్‌కు కొంత ఇచ్చేవారన్నారు. ఇలా లోకేశ్ కుమార్ మీనా అనే వ్యక్తికి ఆన్‌లైన్‌లో టెలిగ్రామ్ ద్వారా మోసం చేసి డబ్బులు సంపాదించడం నేర్పించగా బిట్‌కాయిన్‌లో డబ్బులు పెడితే అవి రెట్టింపు అవుతాయని చాలా మందికి పంపాడు. ఈ క్రమంలో వేములవాడ పట్టణం బాలానగర్‌కు చెందిన మిత్రా సచిన్ అనే వ్యక్తికి గుర్తుతెలియని వ్యక్తి నుండి ఇన్‌స్టాగ్రామ్, టెలిగ్రామ్‌లో బిట్‌కాయిన్‌లో డబ్బులు పెడితే డబ్బులు రెట్టింపు అవుతాయని మెసేజ్ మరియు ఫోన్ నెంబర్ 6376012977, 9391264084 ద్వారా మెసేజ్ పంపి మిత్రాని నమ్మించగా లక్షా 183 రూపాయల వరకు భారత్ పే ద్వారా పంపాడు. డబ్బులు రెట్టింపు కాకపోగా తిరిగి రాలేవు దీంతో మోసపోయినట్లు గ్రహించి సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయగా జిల్లా సైబర్ టీం ఆర్ఐ ఎస్.జునైద్ ఆధ్వర్యంలో ఆధునిక సాంకేతికత ఆధారంగా నిందితులను గుర్తించి రాజస్థాన్ వెళ్లి వారిని అరెస్ట్ చేయగా అందులో ఒకరు మైనర్ కావడంతో అక్కడే కోర్టులో హాజరుపరిచి మరో నిందితుడిని వేములవాడకు తీసుకువచ్చి విచారణ చేసి 7 మొబైల్ ఫోన్లు, 2 సిమ్ కార్డులు స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపాడు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, లోన్ యాప్, లాటరీ, పార్ట్ టైమ్ జాబ్, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం, పింక్ వాట్సాప్ పేరుతో సైబర్ మోసాలకు గురికావద్దన్నారు. ప్రజలు సైబర్ మోసాలకు గురైతే వెంటనే ఎన్‌సిఆర్‌పి పోర్టల్‌లో ఫిర్యాదు లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1930 ద్వారా సమాచారం అందించాలన్నారు. ఈ సమావేశంలో టౌన్ సిఐ కరుణాకర్, ఎస్ఐ రమేష్, కానిస్టేబుల్ గోపాల్ పాల్గొన్నారు.




# కోనరావుపేటలో కేంద్ర బృందం పర్యటన

- నాలుగు గ్రామాల్లో పారిశుద్ధ్య పనుల పరిశీలన - సంతృప్తి వ్యక్తం చేసిన బృంద సభ్యులు

**కోనరావుపేట,ప్రభాతవార్త:** కోనరావుపేట మండలంలో కేంద్ర బృందం పర్యటించింది. బుధవారం మండలంలోని మరిమడ్ల,బావుసాయిపేట, ధర్మారం, సుద్దాల గ్రామాల్లో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణకు సంబంధించిన కేంద్ర బృంద పర్యటించింది. ఇందులో భాగంగా గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు పరిశీలించడంతో పాటు ఇంటింటికి సర్వే నిర్వహించారు. కంపోస్ట్ షెడ్ నిర్మాణాలు, నిర్వహణ, ఇంకుడు గుంతల నిర్మాణం, నిర్వహణతో పాటు గ్రామాల్లో పరిశుభ్రత పనులు పరిశీలించారు. గ్రామాల్లో చేపడుతున్న పనులతో పాటు పారిశుద్ధ్య పనులు, కంపోస్ట్ షెడ్డుల నిర్వాహణ, ఇంకుడు గుంతల నిర్మాణం పై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం గ్రామ పంచాయతీల్లో రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు అశోక్,గంగాధర్ అరుణ, ఉప్పుల దేవలక్ష్మి, కేంద్ర బృంద సభ్యులు శ్రీనివాస్,సాయి, వినీత, ప్రవల్లిక, నరేంద్ర, అడిషనల్ డీఆర్డీవో మదన్మోహన్,ఎంపీడీవో రామకృష్ణ,ఏపీడీ నర్సింహులు,ఎంపీవో జోగం రాజు, ఏపీవో శ్రీనివాస్‌లతో పాటు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.





# క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో పనిచేయాలి

**- డీసీసీ అధ్యక్షులు సత్యనారాయణ**

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** క్విట్ ఇండియా దినోత్సవం సందర్భంగా బుధవారం కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి డిసిసి అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డితో పాటు పలువురు నాయకుల సమక్షంలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. అనంతరం కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ.. 1942 ఆగస్టు 9న మహాత్మా గాంధీ ముంబైలో నిరంకుశ బ్రిటిష్ ప్రభుత్వాన్ని ఈ దేశం నుండి తిరిమి కొట్టడం కోసం క్విట్ ఇండియా ఉద్యమాన్ని ప్రారంభించడం జరిగిందని, చాలా సంవత్సరాల తర్వాత బ్రిటిష్ ప్రభుత్వాన్ని ఈ దేశం నుండి తరిమికొట్టిన అనంతరం 1947లో మనకు స్వాతంత్రం లభించగా నాటి నుండి దేశంలో అన్ని మతాలు వర్గాల వారు కలిసి సామరస్యంగా జీవిస్తుండగా నేడు కులాలు మధ్య చిచ్చు పెట్టి మతం పేరుతో ప్రజలను విడగొట్టి దేశ ఐకమత్యాన్ని దెబ్బతీయడానికి ఈ మతతత్వ శక్తులు భారత్‌కు తోడో అనే నినాదంతో పనిచేస్తున్నారు, అందుకే ఇలాంటి మతతత్వ శక్తులను అంతమొందించడానికి క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పిలుపునిచ్చారని



అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ చైర్మన్ ఎండి.ముస్తాక్, నాయకులు మేనేని రోహిత్‌రావు, కొరివి అరుణ్‌కుమార్, మడుపు మోహన్‌వెన్న, రాజ మల్లయ్య, భూంపల్లి రాఘవరెడ్డి, సలీముద్దీన్, సిరిపురం నాగప్రసాద్, నూనె గోపాల్‌రెడ్డి, గుంటి శ్రీనివాస్‌రెడ్డి, మామిడి సత్యనారాయణరెడ్డి, షబానా మహమ్మద్, ముల్కల యొన హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ డ్రైవర్లకు శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమం

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, వస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ వి.సి.సజ్జనార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు తెలంగాణ ఆర్టీసీ ఏప్రిల్ ఛాలెంజ్ ఫర్ ట్రైనింగ్‌లో భాగంగా గత నెల 25వ తేదీ నుండి కరీంనగర్ జోనల్ వర్క్ షాప్ ఆవరణలో చోళ ఎంఎస్ రిస్క్ సర్వీసెస్ సంస్థ ప్రతినిధులచే నిర్వహించబడిన శిక్షణా కార్యక్రమం బుధవారం ముగిసింది. ఈ శిక్షణా కార్యక్రమంలో రీజీయన్‌లోని 1771మంది డ్రైవర్లు శిక్షణ పొందారు. ఈ ముగింపు కార్యక్రమానికి కరీంనగర్ రీజనల్ మేనేజర్ ఎన్.సుచరిత, కరీంనగర్ జోన్ సెక్యూరిటీ అధికారి భావ్‌రావు, డిప్యూటీ రీజనల్ మేనేజర్(ఆపరేషన్స్) ఎన్.చందర్‌రావు, డిప్యూటీ రీజనల్ మేనేజర్(మెకానిక్) కె.సత్యనారాయణ, డిప్యూటీ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ స్వప్న కుమారి, డిపో మేనేజర్లు కరీంనగర్-1, ప్రణీత్, కరీంనగర్-2 మల్లయ్య, సిరిసిల్ల మనోహర్, పర్సనల్ ఆఫీసర్ ఎం.చంద్రయ్య, అకౌంట్స్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, వర్క్స్ మేనేజర్ సుగుణాకర్, స్టోర్స్



ఆఫీసర్(రిసిప్ట్స్) భూపతిరెడ్డి, చెన్నై చోళ ఎంఎస్ రిస్క్ సర్వీసెస్ ప్రాజెక్టు మేనేజర్ సుబ్బారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ.. తాము ఇప్పటి వరకు రాష్ట్రంలోని అన్ని రీజియన్‌లలో కలిపి దాదాపు 20,000 మంది డ్రైవర్లకు శిక్షణ ఇచ్చామన్నారు. ఇలాంటి విక్షణా కార్యక్రమమును ఏర్పాటు చేసిన అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. భావ్‌రావు మాట్లాడుతూ.. డ్రైవర్లే ఆర్టీసీకి మూల స్తంభాలని, వారు సరియైన నిద్ర కలిగి ఉండి, బస్సు నడిపేటప్పుడు ఎలాంటి ఇతర ఆలోచనలు లేకుండా ఏకాగ్రతతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చోళా సంస్థకు చెందిన మురళీకృష్ణ, ప్రేమ్‌నాథ్, సెంథిల్, డాక్టర్ చందూ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చోళన సంస్థ ప్రతినిధులకు శాలువాలతో సన్మానం చేయడం జరిగింది.

# స్మార్ట్ సిటీ కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో స్కామ్స్

**- నిబంధనలకు విరుద్ధంగా క్యాంటీలివర్స్, యునీపోల్స్ ఏర్పాటు**

**- ఎఐఎఫ్‌బీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి జోజిరెడ్డి**

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** స్మార్ట్ సిటీ కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ స్కామ్స్‌కు కేరాఫ్ కాగా, బల్దియా సిబ్బంది హోర్డింగ్ స్కీమ్‌ను కూడా వదలడం లేదని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి జోజిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కరీంనగర్ స్మార్ట్ సిటీ హోదా పొందాక పైసలపైనే దృష్టి పెట్టానని, సామాన్య, మధ్యతరగతి బుద్ధి జీవుల్లా కనిపించినవాళ్లు సైతం ఇప్పుడు 11 ఏసీలతో, మూడు నాలుగు ఫ్లోర్‌లతో ఇళ్లను నిర్మించుకుంటూ ఆ ఎదుగదలను చూసిన అందరినీ సంభ్రమాశ్చర్యాలకు గురిచేస్తున్న పరిస్థితి నెలకొందన్నారు. స్మార్ట్ సిటీ అయ్యాక రోడ్ల నుంచి మొదలుకుంటే ఎలక్ట్రిసిటీ బల్బులు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కంపును కూడా వీడకుండా స్కామ్స్ జరుగుతున్నాయని, నిత్యం ఏదో ఒక ఆరోపణలు వెల్లువెత్తుతూనే ఉన్నాయన్నారు. యాడ్స్ నుంచి షెటర్స్ వరకూ ఏదైనా ఆయినవాళ్లకు కట్టబెట్టడం, కాని వాళ్లను పక్కన బెట్టడం నోటు వెయిట్ చూసి వారిని అనుమితిని ఇవ్వడం కరీంనగర్ బల్దియాలో పరిపాటిగా మారిందన్నారు. ప్రధాన రోడ్లపై ఉండే బిల్డింగ్స్‌పై వాహనదారుల దృష్టి మళ్చేలా పెడుతున్న హోర్డింగ్స్, బ్యానర్స్‌పై, ఫ్లెక్సీలపై ప్రభుత్వం నిషేధం విధించినా పెట్టడంపై నగరానికి చెందిన గొర్రె సంపత్ ఆర్టీఐ ద్వారా సమాచార సేకరణకు పూనుకున్నాడని, సమచారం సేకరించగా స్కాం వివరాలు బయటకొచ్చాయని తెలిపారు. అడ్వర్టైజ్‌మెంట్స్‌కు సంబంధించి క్యాంటీలివర్స్ ఏర్పాటులో గానీ, యునీపోల్స్ ఏర్పాటులో గానీ, హోర్డింగ్స్ ఏర్పాటులో గానీ, చాలా అవకతవకలున్నట్లుగా తేలిందని, క్యాంటీలివర్స్ కనీసం 9 ఫీట్ల దూరంలో ఉండాలన్నారు. అది కూడా రోడ్డు మలుపుల వద్ద ఉండకూడదని, హోర్డింగ్స్‌కు సంబందించి కాలం చెల్లిన బిల్డింగ్స్‌పై భారీగా ఏర్పాటు చేస్తున్నారని, చాలావాటికి నిబంధనల ప్రకారం విద్యుత్ అధికారులు, ట్రాఫిక్ పోలీస్ విభాగాల నుంచి అనుమతులు లేకపోవడానే కరీంనగర్ బల్దియాలో జరుగుతున్న అడ్వర్టైజ్‌మెంట్స్ హోర్డింగ్స్ స్కామ్స్‌లో మతలబేంటన్న ప్రశ్నలను రేకెత్తిస్తున్నారని అన్నారు. మరోవైపు బల్దియా ఆదాయానికి ట్యాక్స్ రూపంలో గండి పడుతుండటంతో పాటు ఆ యాడ్స్ ఇస్తున్న సంస్థలు మాత్రం కోట్లల్లో సంపాదిస్తున్నాయనే ఆరోపణలకు ఇప్పుడు స్పష్టమైన సమాధానం రావాల్సి ఉందన్నారు.

# గృహలక్ష్మి పథకం కోసం దరఖాస్తు చేసుకోవాలి

**- మానకొండూర్ ఎంపీడీవో దివ్యదర్శనరావు**

**మానకొండూర్, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేసిన గృహలక్ష్మి పథకం కోసం లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం కోసం ఎంపడీవో, తాహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని మానకొండూర్ మండల ప్రజలకు ఎంపీడీవో దివ్యదర్శనరావు బుధవారం తెలిపారు. గృహలక్ష్మి పథకం కింద ఇండ్లు నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకుని లబ్ధిదారులు ఇల్లు మహిళ పేరుపై మంజూరు చేయడం జరుగుతుందన్నారు. దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులు, కుటుంబ సభ్యులకు ఆహార భద్రత కార్డు ఉండాలి, లబ్ధిదారుకు గృహం నిర్మించుకొనుటకు స్థలం ఉండాలన్నారు. లబ్ధిదారులు గ్రామవాస్తవవ్యుడై ఉండాలి. అలాగే ఆధార్, రేషన్‌కార్డు లో గ్రామానికి సంబంధించిన అడ్రస్ ఉండాలని తెలిపారు. దరఖాస్తుదారులు ఇప్పటికే ఆర్టీసీ రూమ్‌తో ఇల్లు కలిగి ఉండరాదని, దరఖాస్తుదారులు కుటుంబ సభ్యులు, ప్రభుత్వ ఉత్తర్వు నెంబర్ 59 రెవెన్యూ (అసైన్మెంట్1)డిపార్ట్మెంట్ తేదీ 30.12.2014ద్వారా లబ్ధిపొంది ఉండకూదన్నారు. దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులు దరఖాస్తు వెంట రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, ఓటర్‌కార్డు, కుల దృవీకరణ పత్రం, నివాస స్థలానికి సంబంధించిన పత్రం ఒకవేళ వికాలాంగులు అయితే సదరం సర్టిఫికెట్, బ్యాంకు పాసుబుక్ ఆధా ర్‌కార్డులో, ఓటర్‌కార్డులో ఒకే విధంగా చిరునామాలు కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ కోరారు.



# కరీంనగర్ వార్త

## కరీంనగర్ రైల్వే ముఖచిత్రాన్ని మార్చడానికి బీజేపీ కృషి

**- బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర**



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** కేంద్రంలో బీజేపీ మోడీ ప్రభుత్వం కరీంనగర్ రైల్వే ముఖచిత్రాన్ని మార్చడానికి ఎంతో కృషి చేస్తుందని, ఎంపీ బండి సంజయ్‌కుమార్ కృషితో వందల కోట్ల నిధులతో రైల్వే అభివృద్ధి పనులు, కరీంనగర్ మీదుగా ఇతర ప్రాంతాలకు కొత్త రైల్వే లైన్ల సర్వే పనులు జరుగుతున్నాయని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర తెలిపారు. బుధవారం కరీంనగర్‌లో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఓబి నిర్మాణ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ ప్రత్యేక చొరవ తీసుకొని అనేకసార్లు కేంద్ర మంత్రులు, రైల్వే అధికారులతో చర్చలు జరిపి, కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి సేతు బందు పథకం ద్వారా సుమారు రూ.125 కోట్లతో వంద శాతం కేంద్ర ప్రభుత్వ నిధులతోనే రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులకు మోక్షం కలిగించారన్నారు. కరీంనగర్ అమృత్ భారత్ స్టేషన్ భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా రూపుదిద్దుకోనుందన్నారు. కేంద్రంలోని బీజేపీ మోడీ ప్రభుత్వం కరీంనగర్ రైల్వే స్టేషన్‌ను ప్రయాణికుల, సరుకుల రవాణా కోసం మరింత అందుబాటులోకి తేవడానికి సమగ్ర ప్రణాళికతో ముందుకు కొనసాగుతుందని ఆయన అన్నారు.

## దేశంలో గిరిజన తెగల మధ్య ఘర్షణను నివారించండి

**- బీమా సాహెబ్**



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** దేశంలో గిరిజన తెగల మధ్య నెలకొన్న ఘర్షణను తక్షణం నివారించాలని కేంద్ర ప్రభుత్వాన్ని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు భీమా సాహెబ్ డిమాండ్ చేశారు. బుధవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో ప్రపంచ ఆదివాసీ గిరిజన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భీమా సాహెబ్ మాట్లాడుతూ.. గిరిజన తెగల మధ్య ఘర్షణ పెడుతున్న బిజెపి కుట్రలకు వ్యతిరేకంగా పోరాడాలని, గిరిజన హక్కులను కాపాడుకోవాలని, మణిపూర్‌లో గిరిజన తెగలను రక్షించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నగర ప్రధాన కార్యదర్శి గుగులోతు రవీందర్‌నాయక్, జిల్లా నాయకులు అజయ్‌కుమార్, సంపత్‌నాయక్, ప్రకాష్, రమేష్, సురేష్తి రుపతి శ్రీనివాస్, కృష్ణానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీలు చెడిపోయిన మహిళకు అండగా నిలిచిన చైతన్య ఫౌండేషన్

**మల్యాల, ప్రభాత వార్త:** మల్యాల మండల కేంద్రానికి చెందిన జిల్లాల మీనాక్షి అనే మహిళ కిడ్నీలు చెడిపోయి అనారోగ్యంతో పాటు ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న తెలంగాణ యువ చైతన్య ఫౌండేషన్ కీసరి గణేష్ ( ఆర్మీ) మానవత్వంతో మహిళ వైద్యానికి చేయూతనిచ్చారు. ఈ మేరకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరికి సహాయం చేసి ఆదుకోవాలని సంకల్పంతో మహిళ వైద్య ఖర్చులకు గాను ఫౌండేషన్ నుండి సేకరించిన రూ. 20వేల ఆర్థిక సహాయాన్ని బుధవారం స్థానిక ఫౌండేషన్ సభ్యులు బాధిత మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బొజ్జ నర్సయ్య, లవన్, నీలం రవి, గుర్రం శ్రీధర్, దొంతర వేణు, శేఖర్, మేడబోయిన వెంకటేశం, తాటిపాముల సాయి చరణ్, మల్యాల శ్రీను, వేణుగోపాల్, రాజేష్, కోయిల మల్లేశం, గడుగు గంగ, నర్సయ్య తో పాటు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# పద్మశాలి రాజకీయ యుద్ధభేరి సభను విజయవంతం చేయాలి

**- చేనేత ఐకాస జిల్లా కార్యదర్శి గాదె గుణసాగర్ నేత**

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



పద్మశాలి రాజ్యాధికార సాధన కోసం ఈనెల 13న కోరుట్లలో నిర్వహించ తలపెట్టిన రాజకీయ యుద్ధభేరి పద్మశాలి ఆత్మగౌరవ సభకు పద్మశాలి కుల బాంధవులు అధిక సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని చేనేత ఐకాస జిల్లా కార్యదర్శి గాదె గుణసాగర్ నేత పిలుపునిచ్చారు. ఈ సభకు ముఖ్య అతిథిగా మధ్య ప్రదేశ్ ప్రిన్సిపాల్ సెక్రటరీ సమాజ సేవకర్త కలెక్టర్ పరికిపండ్ల నరహరి ఐఏఎస్ హాజరవుతున్నారని తెలిపారు. చేనేత వృత్తిలోని నిరుపేదలు ఉద్యోగాలు రాక ఉపాధి లేక కులవృత్తిని వదిలి ఉపాధి కోసం దుబాయ్ బీవండి ఇతర ప్రాంతాలకు వలస వెళ్ళి గుమస్తాలుగా సెక్యూరిటీ గార్డులుగా పని చేస్తూ చాలీచాలని జీతాలతో జీవనం వెల్లదీస్తున్నారని వెళ్ళిన చోట సరైన వసతులు లేక సరైన ఉపాధి లేక అర్ధాకలితో జీవిస్తున్నారని తెలిపారు. వృత్తిని వదిలి వెళ్ళి సెక్యూరిటీ గార్డులు గుమస్తాలుగా పనిచేస్తూ వెనుకబడి ఉన్నారని అన్నారు. పద్మశాలీల బ్రతుకులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మన బ్రతుకులు మారాలంటే పద్మశాలి బాగోగులు గురించి వారి భవిష్యత్తు గురించి పాటుపడే నాయకుడు రావాలంటే పద్మశాలి నాయకుడు చట్టసభల్లో ఉండాలని అన్నారు. రాజ్యాధికార సాధన కోసం ఈనెల 13న కోరుట్లలో నిర్వహించే పద్మశాలి రాజకీయ యుద్ధభేరికి ప్రతి ఇంటి నుండి ఇద్దరు కదిలి రావాలని, స్త్రీ, పరుషులు కథం తొక్కాలని పద్మశాలి ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# చేనేత దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**



జమ్మికుంటలోని స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో జాతీయ చేనేత దినోత్సవం వారోత్సవాలలో భాగంగా హుజురాబాద్ నియోజకవర్గ స్థాయి పరిధిలో ఉన్నటువంటి హుజురాబాద్, జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలాలలోని పాఠశాలలోని 8,9,10 తరగతి చదువుతున్న విద్యార్థులకు డిజైన్లు ఉత్పత్తులు ఉపాధి కల్పనకు ప్రత్యేక సూచనతో తెలంగాణ రాష్ట్రంలో చేనేత రంగం యొక్క ప్రాముఖ్యత, పాత్ర అనే అంశంపైన బుధవారం ఉదయం 11 గంటలకు పాఠశాల ఆవరణలో వ్యాసరచన చిత్రలేఖన పోటీలను నిర్వహించినట్లు మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆగస్టు 7 జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం ఇచ్చినటువంటి సూచనల ప్రకారం జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు జాతీయ వారోత్సవాలలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. నేడు 9వ వారోత్సవాలు జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాసరచన చిత్రలేఖనం పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో వ్యాసరచన ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో వరుసగా సిహెచ్ కావ్య కెజీబివి ఇల్లందకుంట, ఏ. కార్తీక్ శర్మ జడ్‌పిహెచ్ఎస్ ఎలబాక వీణవంక, మేరి ఏంజెల్ జడ్‌పిహెచ్ఎస్ చెల్పూరు హుజురాబాద్ విజేతలుగా, అదే విధంగా చిత్రలేఖన పోటీలలో జి. లక్ష్య జడ్‌పిహెచ్ఎస్ గర్ల్స్ జమ్మికుంట, కె. సుప్రజ కెజిబివి ఇల్లందకుంట, జే. రవితేజ జడ్‌పిహెచ్ఎస్ చెల్పూరు హుజురాబాద్ విజేతలుగా నిలిచారని తెలిపారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులు నేడు నియోజకవర్గ పరిధిలో ఉదయం 11 గంటలకు జమ్మికుంట పట్టణంలోని ఎంపిఆర్ గార్డెన్ లో జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమాన్ని టెక్స్‌టైల్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని అట్టి కార్యక్రమంలో విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా అదే వేదిక వద్ద చేనేత వస్త్రాలకు సంబంధించి ఫ్యాషన్ షో కూడా నిర్వహించడం జరుగు తుందని కావున వాటిలో పాల్గొనే విద్యార్థులు రేపు అదే వేదిక వద్ద హాజరై ప్రదర్శనలో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల సదానందం, వెంకటేశ్వర్లు, కిషన్ రెడ్డి, శ్రీమన్నారాయణ, వివిధ మండలాల నుంచి విచ్చేసిన 11 పాఠశాలల గైడ్ ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు సురేష్, గుర్రప్ప రవి, 22 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ పేమెంట్లపై జర జాగ్రత్త..

**-ఏసిపి జీవన్‌రెడ్డి**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

ఆన్‌లైన్ పేమెంట్లపై రోజు రోజుకు పెరుగుతున్న మోసాలపై ప్రజలు, ముఖ్యంగా వ్యాపారస్తులు జర జాగ్రత్తగా ఉండాలని హుజురాబాద్ ఏసిపి ఎల్ జీవన్‌రెడ్డి బుధవారం జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. గత కొద్ది రోజులుగా హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో పేటియం, ఫోన్‌పే, గూగుల్ పేల ద్వారా ఆన్‌లైన్ సాఫ్ట్‌వేర్, స్కానర్లను చెక్ చేస్తామని వచ్చి వారి ఖాతాల్లో ఉండే మొత్తం నగదు స్వాహా చేసిన సంఘటనలు కోకోల్లలు. ఇదే తరహాలో జమ్మికుంటలో ఇటీవల కాలంలో పలు దుకాణాల యజమానుల వద్దకు ఫలానా కంపెనీ నుండి వచ్చామని, నమ్మబలికించి ఫోన్‌పే, గూగుల్ పే, పేటియంల స్కానర్ల సాఫ్ట్‌వేర్ పరిశీలిస్తామని చెప్పి కొత్తూరి సమ్మిరెడ్డి, అనంతుల శివశంకర్, రమేష్‌ల వద్ద నుండి సుమారు లక్ష 75వేల రూపాయలను స్వాహా చేసినట్లు తెలిసి, జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో మోసపోయిన పలు దుకాణాల యజమానులు ఫిర్యాదు చేసినట్లు ఏసిపి జీవన్‌రెడ్డి తెలిపారు. ఈ విషయంపై



పోలీసులు గట్టి నిఘా పెట్టారని, మోసగాడి కదలికలపై నిఘా వేసినట్లు ఏసిపి జీవన్‌రెడ్డి తెలిపారు. ఇప్పటికైన వ్యాపారస్తులు, ప్రజలు గుర్తు తెలియని వ్యక్తులకు మీ ఆన్‌లైన్ పేమెంట్లను చెక్ చేసేందుకు ఎవరికి ఆశ్రయించవద్దని, తమ పేమెంట్లపై సందేహం ఉంటే బ్యాంకులను, పోలీసులను ఆశ్రయించాలని ఏసిపి జీవన్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ బి రమేష్, ఎస్సై యూనుస్‌లతో పాటు పలువురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# తను లేకపోయినా.......... కళ్ళు పదిలం

**ఓదెల, ప్రభాత వార్త:**



ఓదెల గ్రామానికి చెందిన బుద్దె శంకరయ్య బుధవారం మృతి చెందారు. ఆయన నేత్రాలను దానం చేస్తే ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించవచ్చని కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ పెద్దపల్లి జిల్లా అద్యక్షులు డాక్టర్ భీష్మాచారి అవగాహన కల్పించారు. అందుకు కుటుంబ సభ్యులు అంగీకరించగా సికింద్రాబాద్ వాసన్ ఐ బ్యాంక్ టెక్నిషియన్ వాసన్ కిరణ్ ద్వారా నేత్రాలను సేకరించి ఐ బ్యాంక్ కు తరలించారు. అంధులకు వెలుగులు ప్రసాదించుట కు ముందుకు వచ్చిన కుమారుడు, కోడలు బుద్దే హరికృష్ణ, వాణి, బుద్దె ప్రకాష్, కూతురు అల్లుడు రజిత, తిరుపతి లను సదాశయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు టి. శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, పృథ్వీరాజ్, వాసు, సారంగం, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ వేణు, సంతోష్, రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షులు తానిపర్తి విజయ లక్ష్మి, బంక కళావతి, కోశాధికారి మనీషా అగర్వాల్, ప్రతినిధి బేణిగోపాల్, త్రివేది అభినందనలు తెలిపారు.

# బచ్ పన్ పాఠశాలలో ఘనంగా గ్రీనరీ వేడుకలు

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**



పారిశ్రామిక ప్రాంతం లోని బచ్‌పన్ పాఠశాలలో బుధవారం గ్రీనరీ వేడుకలను ఘనంగా చేపట్టారు. పాఠశాల ఆవరణంలో గ్రీన్ బెలూన్స్‌తో పచ్చదనం ఉట్టిపడేలా అందంగా ముస్తాబు చేశారు. చిన్నారులు గ్రీన్ దుస్తులతో హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పండ్లు, కూరగాయలపై, పచ్చదనంపై హెచ్‌ఎం సుధారాణి విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ లావణ్య, శ్రీదర్, ఉపాధ్యాయులు నసీమా బేగం, కావ్య, స్రవంతి, మమత, శివానీ, సునీత, సుప్రజ, వసీం, భాగ్యలక్ష్మి, శృతి, కౌసర్, భాను, రజిత, హారిక, శైలజ, శివానీ తదితరులున్నారు.

## హుజూరాబాద్ వార్త

# యువత కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



యువత కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని టిపిసిసి ఎగ్జిక్యూటివ్ మెంబర్ సాయిని రవి పిలుపునిచ్చారు. యూత్ కాంగ్రెస్ 63వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని బుధవారం యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు తెలుకుంట్ల ప్రశాంత్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టిపిసిసి ఎగ్జిక్యూటివ్ మెంబర్ సాయిని రవి మాట్లాడుతూ... రానున్న రోజుల్లో యువత అందరూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని కోరారు. రానున్న రోజుల్లో ప్రతి గ్రామ గ్రామాన యూత్ డిక్లరేషన్ ప్రజలలోకి తీసుకుపోయేలా కార్యక్రమాలు చేపడతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు తెలుకుంట్ల ప్రశాంత్ (సన్ని), సజ్జద్ మొహమ్మద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గూడెపు సారంగపాణి, వినోద్, నయీం, అజయ్, శంకర్, అరవింద్, విన్ను, ఇమ్రాన్, శ్యామ్, పర్వేజ్, బబ్బి, సలీం తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**



బాల వికాస స్వచ్చంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో జమ్మికుంట మండలంలోని సైదాబాద్ గ్రామం లో బుధవారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. జమ్మికుంట పట్టణంలోని ఆదిత్య మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ఆకుల శ్రీనివాస్, స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ చెరుప ఆమని రెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 156 మంది నిరుపేద ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పుప్పాల శైలజ రాజారాం, పాలకవర్గ సభ్యులు, ఆదిత్య మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు ఆకుల శ్రీనివాస్, చెరుకు ఆమని రెడ్డి, మేనేజ్‌మెంట్ ఎల్కా దేవేందర్ రెడ్డి, బాలవికాస జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన, కో ఆర్డినేటర్లు సంధ్య, సుమలత, సరోజన తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు అంజన్న హుండీ ఆదాయం రూ. కోటి 15.58 లక్షలు

**మల్యాల, ప్రభాత వార్త:**



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి హుండీ ఆదాయాన్ని బుధవారం లెక్కించారు. ఈ సందర్భంగా 75 రోజులకు గాను భక్తులు వివిధ కానుకల రూపంలో సమర్పించిన వాటిలో నగదుగా రూ. కోటి 15 లక్షల 58,532 ఆదాయం సమకూరినట్లు అధికారులు పేర్కొన్నారు. మిశ్రమ బంగారం 27 గ్రాములు వెండి 4 కిలోల 800 గ్రాములు, 70 విదేశీ కరెన్సీలను భక్తులు కానుకల రూపంలో హుండీలో సమర్పించుకున్నారని అధికారులు తెలిపారు. లెక్కింపు కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ ట్రస్ట్ మారుతి స్వామి, ఆలయ ఈవో వెంకటేష్ తో పాటు ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరిస్తాం

**- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సింగరేణి

కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. సింగరేణి కార్మికుల ఆశీర్వాద యాత్రలో భాగంగా బుధవారం సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2వ గని, ఏరియా వర్క్‌షాప్‌లోని కార్మికులను ఆయన కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సింగరేణిని ప్రైవేట్ పరం కాకుండా అడ్డుకుంటామని అన్నారు. సింగరేణి యాజ మాన్యం బొగ్గు ఉత్పత్తితోపాటు కార్మికులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికల్లో రామగుండం నుంచి తనకు ఒకసారి అవకాశం ఇవ్వాలని కార్మికులను కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్పొరేటర్లు కాల్వ లింగస్వామి, మహంకాళి స్వామి, ఎండి.ముస్తాఫా, తాళ్లపల్లి యుగేందర్, కొప్పుల శంకర్, నాయిని ఓదెలు, దూళికట్ట సతీష్, సిరిశెట్టి సతీష్, ఉమ్మెత్తుల దేవేందర్ రెడ్డి, బొంతల లచ్చన్న, గౌస్, మాటూరి సత్యప్రసాద్, ఆరిఫ్, రాసమల్ల కిరణ్, శ్రీనివాస్, అనుమ సత్యనారాయణ, విజయ్, సోహెల్ తదితరులున్నారు.

# పద్మశాలి యుద్ధభేరి ఛలో కోరుట్ల సభను జయప్రదం చేయండి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



ఈ నెల 13న జరిగే పద్మశాలి యుద్ధభేరి ఛలో కోరుట్ల సభను జయప్రదం చేయాలని పద్మశాలి సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల రామ్మూర్తి, యైటింక్లయిన్‌కాలనీ అధ్యక్షుడు దేవనపల్లి చక్రపాణి పద్మశాలీ కుల బాంధవులకు పిలుపునిచ్చారు. గోదావరిఖని మార్కండేయ కాలనీలోని పద్మశాలి కమ్యూనిటీ భవన్‌లో ఛలో కోరుట్ల సన్నాహక సమావేశంను జిల్లా అధ్య క్షుడు వేముల రామ్మూర్తి అధ్యక్షతన చేప ట్టారు. అనంతరం ఛలో కోరుట్ల సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పద్మశాలి సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల రా మ్మూర్తి, యైటింక్లయిన్‌కాలనీ అధ్యక్షుడు దేవనపల్లి చక్రపాణి మాట్లాడుతూ రాజ్యాధికార సాధన కోసం పద్మశాలీయులు రాజకీయ యుద్ధభేరి కోరుట్ల సభకు అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సాయిని మహేందర్, గుండేటి రాజేష్, మున్సిపల్ గౌరవ అధ్యక్షులు మండల సత్య నారాయణ, రామగుండం మున్సిపల్ ప్రధాన కార్యదర్శి ఆడెపు శంకర్, సాంబారి రాజేష్, కూర్మ శ్రీనివాస్, చిట్టి మహేష్ తదితరులున్నారు.

## భూ తగాదాల విషయంలో బైండోవర్

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో భూతగాదాల విషయంలో మెరుపుల శంకర్ అనే వ్యక్తిని బుధవారం తహశీల్దార్ శ్రీనివాస్ ముందు బైండోవర్ చేసినట్లు చందుర్తి పోలీసులు తెలిపారు. గ్రామంలో గుంటి మల్లేశం, శంకర్ మధ్య భూ వివాదం, గొడవలు జరగడంతో శంకర్ మల్లేశంపై దాడికి యత్నించగా, బాధితుడు ఫిర్యాదు మేరకు శంకర్‌ను బైండోవర్ చేయడం జరిగిందని అన్నారు.

## పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను బుధవారం పశు వైద్యశాల డాక్టర్ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఇచ్చారు. ముఖ్య అతిథులుగా సర్పంచ్ తుంగాని సమ్మయ్య యాదవ్, ఎంపిటిసి దొడ్డ గీతారాణి బాలాజీలు ముఖ్య అతిథులుగా హాజరై టీకాల కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో పరిసరాలు, వాతావరణం కలుషితం అవుతుందని, తద్వారా పశువులకు వ్యాధులు సంక్రమిస్తాయని, వైరస్ ప్రభావంతో గాలికుంట వ్యాధి సంక్రమిస్తుందని పశువైద్యాధికారి తెలిపారు. పశువులకు గాలికుంట వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని సూచించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు అశోక్, గోపాల మిత్రులు, పశు మిత్రులతోపాటు రైతులు పాల్గొన్నారు.

## సివిల్ ఎస్ఐగా ఎంపికైన అమూల్యకు ఘన సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఎఐటి యుసి) రామగుండం నగర కమిటీ, సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో నిరుపేద పారిశుధ్య కార్మికుల రాలిగా విధులు నిర్వహిస్తున్న గైకాని రాజేశ్వరి కూతురు అమూల్య సివిల్ ఎస్ఐగా ఎంపికైన సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, ఎఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి శనిగరపు చంద్రశేఖర్లు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి బుధవారం ఘనంగా సన్మానించి, సత్కారం చేశారు. భవిష్యత్‌లో ఇంకా ఉన్నత మైనటువంటి స్థాయిలో పదవులను పొందాలని ఆకాంక్షించారు. ఎఐటియుసి నగర అధ్యక్షులు అబ్దుల్ కరీం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి శనిగరపు చంద్రశేఖర్, ఎండి.అన్వర్, వైనాల రవి, ఐలయ్య, బాలరాజు, నేహాల్, వంశీ, రాజేశ్వరి, నర్మద, ఎల్లమ్మ, లక్ష్మి, విజయ, మల్లేష్, రజిత, స్వప్న, సునీత, సుజిత్, తులసి తదితరులున్నారు.

## ఎల్ఓసిలను అందజేసిన ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త.



కిడ్నీ ఇన్ఫెక్షన్‌తో బాధ పడుతున్న పెద్దంపేట గ్రామానికి చెందిన ఉప్పుల రాజమణికి రూ.1.25లక్షల, అడ్డగుంటపల్లికి చెందిన చిలారపు అయిలమ్మ మోకాళ్ల చికిత్స కు అవసరమైన లక్ష రూపాయల విలువ గల సిఎంఆర్ఎఫ్ చెక్కులను బుధవారం రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తన నివాసంలో బాధితులకు అందజేశారు. రామగుండం నియోజక వర్గంలో సుమారు 14కోట్ల రూపాయల సిఎంఆర్ఎఫ్, ఎల్ఓసిలను ప్రజలకు అందించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. కార్యక్రమంలో పెద్దంపేట ఎంపిటిసి కొలిపాక శరణ్య మధూకర్, నాయకులు అచ్చ వేణు, మేడి సదానందం తదితరులున్నారు.

## సెస్ అధికారుల నిర్లక్ష్యం... ఎండిపోతున్న పంట పొలాలు

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలంలోని కట్టలింగంపేట గ్రామానికి చెందిన రైతుల పంటల పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రైతుల పొలంలో కరెంట్ స్తంబం కింద పడిపోయింది. దీంతో అధికారులు నూతన విద్యుత్ స్తంభం ఏర్పాటు చేయకపోవడంతో చుట్టూ పక్కల రైతులు అవారి లక్ష్మిరాజ్యం, బోదాసు గంగయ్య, ఎల్లా నరేష్ల పంట పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత 20 రోజుల నుంచి సెస్ అధికారులకు ఎన్నిసార్లు మొర పెట్టుకున్న విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేయడం లేదని రైతులు తెలిపారు. దీంతో విద్యుత్ సరఫరా లేక పంట పొలాలు ఎండిపోయాయని అన్నారు. ఇప్పటికైనా సెస్ అధికారులు స్పందించి నూతన విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు.

## గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు గడువును పెంచాలని వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త.



గృహ లక్ష్మి పథకానికి దరఖాస్తు గడువును పెంచాలని అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్‌కు యువజన కాంగ్రెస్ గోదావరిఖని పట్టన అధ్యక్షుడు కుడిదల శివ బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. దరఖాస్తుల స్వీకరణకు గడువు తక్కువగా కేటాయించడంతో చాలా మంది అర్హులు దరఖాస్తు చేసుకోలేక నష్టపోతారని, దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం దరఖాస్తు గడువును పెంచాలని ఈ వినతి ద్వారా ఆయన కోరారు. వినతి అందించిన వారిలో నాయకులు సురేష్, ప్రవీణ్, అజయ్, సోహెల్ తదితరులున్నారు.




## పిఎం యశస్వి స్కాలర్‌షిప్ కోసం దరఖాస్తులు సమర్పించాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

2023-24 సంవత్సరంకు పిఎం యశస్వి స్కాలర్‌షిప్ కోసం ఓబిసి, ఈబిసి, డిఎన్‌టి విద్యార్థులు టాప్ క్లాస్ స్కూల్ 30వేల స్కాలర్ షిప్ పొందేందుకు గాను రాత పరీక్ష నిర్వహించనున్నామని, ఇందుకోసం విద్యార్థులు దరఖాస్తులను సమర్పించాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి జె.రంగారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 9 లేదా 11వ తరగతి చదువుతున్న ఓబిసి, ఈబిసి, డిఎన్‌టికి చెందిన వారై ఉండి, 2.50లక్షల ఆదాయంలోపు ఉండాలని, ఓఎంఆర్ పద్ధతిన రాత పరీక్ష ఉంటుందని, పరీక్ష సెప్టెంబర్ 29 నాడు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు వెబ్‌సైట్‌లో దరఖాస్తు సమర్పించాలని రంగారెడ్డి ఆ ప్రకటనలో తెలిపారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం మచ్చుపేట గ్రామానికి చెందిన ఎ.శంకరమ్మ, పుల్లూరి బాబు ఇటీవల అనారోగ్యానికి గురి కాగా, ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ద్వారా సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా చెక్కులు మంజూరు అయ్యాయి. ఎ.శంకరమ్మకు 21వేల రూపాయల, పుల్లూరి బాబుకు 8500 రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు కాగా, సర్పంచ్ మేడగోని సతీష్ చేతుల లబ్ధిదారులకు బుధవారం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు చిలువేరి భూమయ్య, గాదె స్వామి, తడూరి నారాయణ, కురుమ కుమార్, కలవేన శ్రీనివాస్ తదితరులున్నారు.

## మిద్దె రాములు జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

ముత్తారం, ప్రభాతవార్త.

తెలంగాణ ఒగ్గు కథ కళారూపానికి వన్నె తెచ్చిన ప్రముఖ ఒగ్గు కథ కళాకారుడు మిద్దె రాములు 83వ జయంతి ఉత్సవాలను పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంథనిలో గురువారం నిర్వహించే ఉత్సవాలను జయప్రదం చేయాలని ఒగ్గు కథ కళాకారుడు నర్ర సతీష్ యాదవ్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. మిద్దె రాములు ఆశయాలను కొనసాగిస్తూ వారి కళను కొనసాగిస్తున్న మిద్దె రాములు శిష్యులకు స్మారక పురస్కారంతోపాటు ఘనంగా సన్మానం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్, మంథని మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ, పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పుట్ట శ్రీ హర్ష హాజరు కానున్నారని తెలిపారు. ఈ ఉత్సవాలకు మంథని నియోజక వర్గంలోని కవులు, కళాకారులు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని కోరారు.

## చందుర్తిలో యువజన కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలను బుధవారం నిర్వహించారు. యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సంతపురి బాలకృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి యూత్ కాంగ్రెస్ కీలకంగా పని చేస్తుందని అన్నారు. మండల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగంపల్లి అజయ్, దారం చంద్రం, సంకోజీ హరీష్, గుంటుక అనిల్, పూదూరి జీవన్, రాంరెడ్డి, ప్రశాంత్ రెడ్డి, ఏరెడ్డి ప్రవీణ్ రెడ్డి, శీలం గణేష్, అభి, ఈగ రమేష్ తదితరులున్నారు.

# ఓట్ల కోసం కెసిఆర్ అడుతున్న నాటకమే ఈ పథకాలు

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో యువజన కాంగ్రెస్ పార్లమెంట్ మాజీ అద్యక్షులు నాగి శేఖర్ మాట్లాడుతూ గృహలక్ష్మి, దళితబంధు, బిసి బందు మైనార్టీ బంధు అని కేసిఆర్ ప్రభుత్వం పేద ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు. కేవలం ఓట్ల కోసమే ఈ పథకాలను వాడుకుంటుందని పేద ప్రజలకు మేలు చేసేలా ఈ పథకాలను అమలు చేయడం లేదని కనీసం వాటికి అప్లై చేసుకునే సమయం కూడా ఇవ్వడం లేదని గృహలక్ష్మి పథకానికి మూడు రోజులు సమయం ఇచ్చి కుల, ఆదాయ, సర్టిఫికెట్లు అడుగుతున్నారని అవి రావడానికి 15 రోజులు సమయం పడుతుందని ఇలా అయితే పథకానికి ఎలా అప్లై చేసుకుంటారో ప్రభుత్వమే సమాదానం చెప్పాలని అన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ సెల్ పట్టణ అద్యక్షులు సంబోజి సునిల్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మొరం రాములు, ఎస్సీ సెల్మండల నాయకులు చిలుక సంజీవ్, శ్రీనివాస్ యాదవ్, యువజన కాంగ్రెస్ నియోజక వర్గఇంచార్జీ ఉపాధ్యాక్షులు కల్లెపల్లి ప్రేమ్కుమార్, ప్రధాన కార్యదర్శి కుమ్మరి అంజి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పిడిశెట్టి కొమురయ్య, కనుకయ్య, లంక శ్రీనివాస్, బిసి సెల్ జిల్లా కార్యదర్శి కడారి రాయుడు, తిరుపతి, నీలం దేవకిషన్, మల్లేశం, తోట సత్యం, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ యుద్దబేరి పోస్టర్ ఆవిష్కరణ

రామడుగు ప్రభాతవార్త:

జనాభాలో అదికశాతం కలిగి ఉన్న పద్మశాలి సామాజిక వర్గానికి రాబోయే అసెంబ్లి ఎన్నికల్లో అధిక శాతం సీట్లు కేటాయించాలని తద్వారా జనాబా దమాషా ప్రకారం చట్ట సభలలో సీట్లు కేటాయించాలని పద్మశాలి సంఘం జిల్లా సమన్వయ కర్త అడిచెర్ల శ్రీనివాస్ జాతీయ యువజన గ్రహీత అలువాల విష్ణులు అన్నారు. బుధవారం గోపాల్రావుపేట పద్మశాలి సంఘం ఆవరణలో పద్మ శాలీల రాజకీయ యుద్దబేరి కరప త్రాలు పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఈ నెల 13న పద్మశాలీల రాజకీయ యుద్దబేరి ఆత్మగౌరవ సభ కోరుట్లలో నిర్వహించడం జరుగుతుందని పార్టీలకతీతంగా సభకు అధిక సంఖ్యలో పద్మశాలీలు హజరై సభను విజయవం తం చేకాలని కోరా రు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు గోలి వినోద్కుమార్, కోలిపాక మల్లయ్య, మోర భద్రేశం, పొరండ్ల



రమేష్, కొలిపాక కమలాకర్, గాలిశంకర్, కొలిపాక మల్లయ్య, అలువాల శంకర్, గోపాల పర్శ రాములు, రామచంద్రం, గోనే రాజు, రాజమల్లు, తిరుమల్, భూమయ్య, ప్రవీణ్, లక్ష్మణ్, లక్ష్మి నారాయణ, సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థికి మొక్కల పెంపకంపై అవగాహన ఉండాలి

రామడుగు ప్రభాతవార్త:



ప్రతివిద్యార్థికి మొక్కల పెంపకంపై తప్పనిసరిగా అవగాహన ఉండాల్సిన అవసరం ఎంతగానో ఉందని ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అదినేత చైర్మెన్ వి నరేందర్రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన హరితహారం కార్యక్రమంలో బాగంగా మండలంలోని గోపాల్రావుపేట ఆల్ఫోర్స్ పాఠశాలలో విద్యా సంస్థల చైర్మెన్ వి. నరేందర్ రెడ్డి బుధవారం విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో చెట్ల పెంపకం ఎంతోముఖ్యమైందని ప్రతి విద్యార్థి కూడా మొక్కల ప్రాముఖ్యతను తెలుసుకుని తమ వంతు బాద్యతగా మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోస్టాఫీస్లో జాతీయ పథకాల విక్రయం

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని పోస్టాఫీస్లో జాతీయ పథకాల విక్రయం చేపట్టారు. ఈ మేరకు హర్ఘర్ తిరంగా 2.0లో భాగంగా పోస్టాఫీస్లో జాతీయ జెండాల సువిక్రయిస్తున్నట్లు చొప్పదండి సబ్ పోస్టుమాస్టర్ రమేష్ తెలిపారు. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్బంగా దేశంలోని పౌరులు తమ ఇండ్లపై మువ్వన్నేల జెండాలను ఆవిష్కరించాలనే ఉద్దేశంతో కేంద్రం చెపట్టిన హర్ గర్ తిరంగ 2.0 కార్యక్రమంలో భాగంగా చొప్పదండి పోస్టాఫీస్లో రెండువేల జాతీయ పథకాలు అందుబాటులో ఉంచామని తెలిపారు. ఆగస్టు 12 వరకువిక్రయాలు కొనసాగుతాయని అన్నారు. జాతీయ జెండా కావల్సిన వారు తపాల కార్యాలయంలో 25 రూపాయలు చెల్లించి పొందవచ్చని అన్నారు. ఆన్లైన్లోబుక్ చేసుకున్నవారికి ఇంటివద్దకే జాతీయ జెండాను డెలవరి చేస్తామని తెలిపారు.

## గృహలక్ష్మీ పథకానికి 445 దరఖాస్తులు

ఎలిగేడు,ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకానికి బుధవారం వరకు 445 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ జై స్వర్ణ తెలిపారు. ఈ నెల 10వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## మేడిపల్లి సత్యం పరామర్శ

రామడుగు ప్రభాతవార్త:



మండలంలోని వన్నారం గ్రామానికి చెందిన మేడి మల్లేశం మంగళవారం అనారోగ్యంతో మృ తి చెందగా చొప్పదండి నియో జక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మేడిపల్లి సత్యంబాదిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనం తరం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఐదువేల రూపాయల ఆర్థిక సహయం అందించారు. ఆయనవెంట వన్నారం ఎంపిటిసి సభ్యుడు జవ్వాజి హరీష్, వార్డు మెంబర్ మహేష్, శ్రీనివాస్, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జీగా వినోద్

గంగాధర ప్రభాతవార్త:



గంగాధర మండలం ఉప్పరమల్యాల గ్రామానికి చెందిన వినోద్ అంబేద్కర్ యువజన సంఘంలో క్రియశీలక పాత్ర పోషించినందుకు గుర్తించిన ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ నియో జకవర్గ స్థాయి సోషల్మీడియా ఇంచార్జ్గా నియ మించినందుకు ప్రత్యేక ధన్యవాదలు తెలి పారు. తనపై నమ్మకంతో బాధ్యత ఇచ్చినం దుకు పార్టీ సేవ చేస్తానని తెలిపారు.

## బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ తహసీల్దార్గా జహీర్ భాష బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న తహసీల్దార్ బిట్ల సుధాకర్ ఎన్నికల బదిలీ కాగా ధర్మారం తహసీల్దార్గా పనిచేసిన జహీర్ పాషా కాల్వశ్రీరాంపూర్కు బది లీపై వచ్చారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ను డిప్యూటీ తహసీల్దార్ ధీరాజ్ ఉదయశ్రీ వైశాలి సిబ్బంది పూలగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు.

## గురుకుల పాఠశాలలో దరఖాస్తుల ఆహ్వానం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం నర్మాల సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో ఖాళీగా ఉన్న సీట్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ నిర్మల బుధవారం తెలిపారు. మొదటి సంవత్సర ప్రవేశంలో ఎంపీసీ గ్రూప్లో ఎస్సీ 3, మైనార్టీ నందు 1, ఒసీ నందు 1, ఎస్సీ నందు 1, మరియు బైపీసీ గ్రూప్లో ఒసీ నందు ఒక్క సీటు ఖాళీ ఉన్నట్లు తెలిపారు. అభ్యర్థులు 2022-23 సంవత్సరంలో 10వ తరగతి ఉత్తీర్ణులైయి ఉండాలని వివరించారు. దరఖాస్తు కోరకు నర్మాల గురుకుల పాఠశాలలో సంప్రదించాలని కోరారు. 10వ తరగతి జీపీఏ ఆధారంగా సీట్లు కేటాయించబడనున్నట్లు పేర్కొన్నారు.

చొప్పదండి వార్త





## డబుల్ బెడ్రూమ్ ఇళ్లను పరిశీలించిన నాగిశేఖర్

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి మండలంలోని నిర్మించిన డబుల్బెడ్రూమ్ ఇళ్లను యువజన కాంగ్రెస్ పార్లమెంట్ మాజీఅద్యక్షులు నాగి శేఖర్ పరిశీలించారు. ఈ సందర్బంగా నాగిశేఖర్ మాట్లాడుతూ డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణము మొదలు పెట్టి సంవత్సరాలు గడుస్తున్న నిర్మాణం పూర్తివడం లేదని నిర్మించిన ఇళ్లలో నాణ్యత పాటించడం లేదని అన్నారు. ప్రభుత్వం కొన్ని గ్రామాల్లోని కొద్ది మందిని మాత్రమే లబ్దిదారులను ఎంపిక చేసి చేతులు దులుపుకున్నారని అన్నారు. సమగ్ర సర్వే రిపోర్టు ఆదారంగా మండలంలోని నిరుపేద కుటుంబాలను గుర్తించి వారందరికి డబుల్ బెడ్రూమ్ ఇళ్లను నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మోరం రాములు,ఎస్సీ సెల్ పట్టణ అద్యఓఉలు సంబోజి సునిల్, ఎస్సీ సెల్ మండల నాయకులు చిలుక సంజీవ్, శ్రీనివాస్ యాదవ్, యువజన కాంగ్రెస్ నియోజక వర్గఉపాధ్యాఓఉలు కల్లెపెల్లి ప్రేమ్కుమార్, ప్రధాన కార్యదర్శి కుమ్మరిఅంజి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పిడిశెట్టి కొమురయ్య, కనుక్య, లంక శ్రీనివాస్, శ్రీకాంత్, బిసి సెల్ జిల్లా కార్యదర్శి కడారి రాయుడు,తిరుపతి, నీలం దేవకిషన్, మల్లేశం, తోట సత్యం, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాగంపేటలో తల్లిపాల వారోత్సవాలు

చొప్పదండి ప్రభాతవార్త:



తమండల పరిధిలోని రాగంపేట గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా పలువురు వక్తలు మాట్లాడుతూ పుట్టిన ప్రతి బిడ్డకు తల్లిపాలను తప్పనిసరిగా పట్టించాలని సూచించారు. పుట్టిన వెంటనే ముర్రుపాలు బిడ్డకు పట్టిస్తే రోగనిరోదక శక్తి పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మామిడి లత రాజేశం, ఎంటిహెచ్ఏ శోభరాణి, హెచ్ ఇఒ ఆనందం, గుమ్లాపూర్ పిహెచ్సి ఎఎస్ఎ స్నేహ, లత, శారద, అంగన్వాడి ఉపాధ్యాయిని బి. సరోజ, ఎల్లమ్మ, పలువురు గర్బవతులు బాలింతలు పాల్గొన్నారు.

## పోస్టాఫీస్లో ఆదార్ సేవలు

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంలోని పోస్టాఫీస్లో ఆదార్ సేవలను అందిస్తున్నారు. ఈ మేరకు ఆధార్ సేవలను అందించేందుకు గాను చొప్పదండి పట్టణానికి చెందిన వల్లాల సంతోష్ను నియామకం చేశారు. గత కొద్ది రోజుల నుండి ఈ కార్యాలయంలో ఆదార్ సేవలు కొనసాగుతున్నాయి. సెల్ నెంబర్ లింకు, ఇమెయిల్ లింకు, చిరునామా మార్పులు, పుట్టిన తేదిలోమార్పులు చెర్పులు నిజాదృవీకరణ పత్రాల ఆదారాలతో ఆదార్లో పొందుపర్చి సేవలను అందిస్తున్నారు. ఈ అవకశాన్ని చొప్పదండి మండలంలోని వారు వినియోగించుకోవాలని కోరారు.

## ఆదర్శ పాఠశాలలో స్వాగత్సోవ వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త:





మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో స్వాగతోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు పాఠశాలలోని ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఈ స్వాగతోత్సవ వేడుకలను నిర్వహించగా చొప్పదండి ఎంపిపి చిలుక రవీందర్ హజరై మాట్లాడారు. విద్యార్థులు నిర్దిష్ట ప్రణాళికు ఏర్పాటు చేసుకుని విద్యను అభ్యసిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కోల రమేష్, వైస్ ప్రిన్సిపాల్ వరప్రసాద్, ముక్తి ప్రసాద్, కల్చరల్ కమిటి ఉపాధ్యాయులు కిరణ్కుమార్, రాధ, కళ్యాణి, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా సిఎన్ఆర్ బర్త్ డే వేడుకలు

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చీటి నర్సింగరావు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మండెపల్లిలో వృద్ధుల ఆశ్రమంలో కేక్ కట్ చేసి వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చీటి నర్సింగరావు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ వెతికి అప్పగించిన పట్టణ సిఐ

వేములవాడటౌన్, ప్రభాతవార్త :



మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితులకు నూతన టెక్నాలజీ సాయంతో వాటిని వెతికించి పట్టణ సిఐ కరుణాకర్ అప్పగించారు. వేములవాడ పట్టణానికి చెందిన ముద్రకోల లక్ష్మి తన జియో ఫోన్, చందుర్తికి చెందిన అన్నాడి దినేష్ వివో ఫోన్ పోగొట్టుకున్నట్లు దరఖాస్తు ఇవ్వగా, సిఈఐఆర్‌లో వారి వివరాలు నమోదు చేసి ఫోన్లను రికవరీ చేసి బాధితులకు బుధవారం సీఐ చేతుల మీదుగా ఫోన్లను అందించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రజలు మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితులు ఎవరైనా స్టేషన్‌కు వచ్చి దరఖాస్తు చేసుకొని సిఈఐఆర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## అమరవీరులకు నివాళులు అర్పించిన బిజెపి నేతలు

వేములవాడటౌన్, ప్రభాతవార్త :



కేంద్ర పార్టీ పిలుపు మేరకు మేరా మిట్టి మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా వేములవాడ పట్టణంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద బిజెపి నాయకులు బుధవారం అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, కౌన్సిలర్, బిజెపి పట్టణ అధ్యక్షుడు రేగుల సంతోష్‌బాబు, రాష్ట్ర నాయకులు ఎర్రం మహేష్, నాయకులు ముప్పిడి శ్రీనివాస్, అన్నారం శ్రీనివాస్, రామతీర్థపు హరీష్, గడ్డమీది శ్రీనివాస్, జక్కుల తిరుపతి, సుదర్శన్ యాదవ్, బుర్ర శేఖర్, మనోజ్, వివేక్‌రెడ్డి, రేగుల రాజ్‌కుమార్, గజ్జెల రమేష్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## వ్యవసాయ క్షేత్ర సందర్శనలో వాగ్దేవి విద్యార్థులు

వేములవాడటౌన్, ప్రభాతవార్త :

వేములవాడ పట్టణంలోని వాగ్దేవి పాఠశాల విద్యార్థులు వ్యవసాయ క్షేత్ర సందర్శనకు వెళ్లారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పర్శరాములు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు వ్యవసాయ సాగుపై ప్రత్యేక శిక్షణ కల్పించేందుకు గాను పంటల సాగు కూరగాయల సాగు విధానంపై అవగాహన కల్పించేందుకు గాను వ్యవసాయ క్షేత్ర సందర్శనకు తీసుకెళ్లినట్లు తెలిపారు. వీటి ద్వారా విద్యార్థులకు వ్యవసాయంపై తదితర పంటలపై అవగాహన పెరుగుతుందన్నారు.



## ఎస్ఐగా ఎంపికైన స్వాతికి సన్మానం

వేములవాడటౌన్, ప్రభాతవార్త :



మొన్నటి రోజున వెలువడిన ఎస్ఐ ఫలితాల్లో వేములవాడ పట్టణానికి చెందిన కొప్పుల స్వాతి ఎస్ఐగా ఎంపిక కాగా, పట్టనంలోని పవిత్ర జూనియర్ కళాశాల యాజమాన్యం, స్వాతిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సెస్ డైరెక్టర్ ఉమ హాజర్తై శుభాకాంక్షలుత ఎలిపారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం మాట్లాడుతూ స్వాతి ఇంటర్మీడియెట్ మా కళాశాలలోనే పూర్తి చేసిందని, మొన్న వెలువడిన ఎస్ఐ ఫలితాల్లో స్వాతి ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థిని విద్యార్థులు స్వాతిని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మల్యాల పర్శరాం, కళాశాల చైర్మన్ ముప్పిడి సుధీర్ కుమార్; వైస్ ప్రిన్సిపాల్ చందు, డైరెక్టర్ గుగ్గిళ్ల అనిల్‌గౌడ్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిసి బందు చెక్కుల పంపిణి

- అన్ని వర్గాల సంక్షేమ పథకాల అమలుకు సిఎం కెసిఆర్ పెద్దపీఠ
- నియోజకవర్గంలో 300 కుటుంబాలకు మూడు రూపాయల కోట్లతో బిసి బందు
- తెలంగాణ రాష్ట్రంలో గొప్ప పథకం బిసి బంధు పథకం
- శాసనసభ్యులు చెన్నమనేని రమేష్

**వేములవాడ ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమ



లక్ష్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వం పనిచేస్తుందని వేములవాడ శాసన సభ్యులు డాక్టర్ రమేష్ అన్నారు.బుధవారం సంగీత నిలయంలో ఎమ్మెల్యే రమేష్‌బాబు మున్సిపల్ చైర్మెన్ మాదవి రాజు, కమీషనర్ అన్వేష్, కౌన్సిలర్లతో కలిసి పట్టణానికి చెందిన 26 కుటుంబాలకు లక్ష రూపాయల చొప్పున చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిసిల అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఇటీవల బిసి బందు పథకం ప్రవేశపెట్టారని అందులో భాగంగా వేములవాడ నియోజక వర్గానికి మొదటి విడతగా 300 కుటుంబాలకు మూడు కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని తెలిపారు. నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బిసిల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. కొట్లాడి సాదించుకున్న తెలంగాణలో అడుగడుగున అభివృద్ధి జరుగుతుందని, అన్ని వర్గాల ప్రజలకు సిఎం కెసిఆర్ సమాన న్యాయం చేస్తున్నారని అన్నారు. దళితబంధు లాగే, బిసి బందు ఏర్పాటు చేసి బిసిలకు పెద్ద దిక్కుగా సిఎం కెసిఆర్ నిలిచారనిఅన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా రైతుబంధు, రుణమాఫీ బిసిబందు, దళితబందు, మైనార్టీ బందు, కళ్యాణలక్ష్మి, పెన్షన్లు, కెసిఆర్ కిట్టు, ఆరోగ్య శ్రీ ఇలా ఎన్నో పథకాలు ప్రజలకుఅందుతున్నాయని అన్నారు.తెలంగాణ రాక ముందు పట్టణంలో నీటికి కటకటగా రోడ్లు అభివృద్ధి లేకుండా ఉండేదని నేడు ఎలా ఉన్నదోఆలోచించాలని అన్నారు. పట్టణంలో 1200 ఇండ్లు నిర్మిస్తున్నామని బద్ది పోచమ్మ ఆలయ అభివృద్ది, గుడి చెరువు సుందరీకరణ పనులు జరుగబోతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నరాల శేఖర్, పార్టీ పట్టణ అధ్యక్షులు పుల్కం రాజు, పార్టీ నాయకులు రామతీర్థపు రాజు, గూడూరి మదు, నామాల లక్ష్మిరాజం, కుమ్మరిశ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ వార్త

## ఎంపిటిసి రాము ఔదార్యం...

తంగళపల్లి, ప్రభాతవార్త :



గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందిన తంగళపల్లి మండలంలోని చిన్నలింగాపూర్ గ్రామానికి చెందిన రేగుల బాలయ్య కుటుంబాన్ని ఎంపిటిసి బైరినేని రాము పరామర్శించి 50 కేజీల బియ్యం, రూ.3 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిటిసి రాముకు బాలయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిట్ల రావు, పిట్ల పర్శరాములు, రేగుల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చీటి బర్త్‌డే వేడుకలు

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండల కేంద్రంలోని తాడూర్ చౌరస్తాలో బిఆర్ఎస్ మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కృష్ణ భగవాన్ ఆధ్వర్యంలో చీటి నరసింహరావు జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి బర్త్ డే వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా చీటి నర్సింగరావుకు బిఆర్ఎస్ నేతలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు, మండల యూత్ అధ్యక్షుడు మహేందర్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు సిలివేరి సంజీవ్, బీసీ సెల్ అధ్యక్షుడు మహేష్ యాదవ్, మాజీ మండల యూత్ అధ్యక్షుడు నక్క ప్రేమ్ కుమార్, టౌన్ ప్రెసిడెంట్ జగన్, సీనియర్ నాయకులు మిట్టపెల్లి జవహర్‌రెడ్డి, అనిల్‌గౌడ్, వెంగళ రమేష్, అంకారపు మహేందర్, మల్లారపు నరేష్, పన్యాల శ్రీనివాస్, మిట్టపల్లి తిరుపతిరెడ్డి, పర్శరాము మల్లాపూర్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు నల్లగొండ ప్రవీణ్ గౌడ్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను సర్పంచ్ మిట్టపల్లి పద్మ జవహర్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు ఆపన్నహస్తంలా ఆదుకుంటుందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లకు లబ్ధిదారుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మిట్టపల్లి పద్మ జవహర్‌రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు అరుకుటి మహేష్, నాగుసని రాజశేఖర్, మల్లారపు నరేష్, గడ్డం అజయ్, నాయిని సాయికృష్ణ, బుర్ర భూమాగౌడ్, ఆంజనేయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గృహాలక్ష్మి పథకం ధరఖాస్తుల కోసం మీసేవల దోపిడీ

## - అధిక ఫీజులు వసూలు చేస్తున్న వైనం

మంథని - ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఇలు ్లలేని పేదవారికి ఇంటి నిర్మాణం కోసం రూ.3లక్షల వరకు ఆర్థిక సహాయం అందించటానికి గృహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టి దానికి ఈనెల 10వరకు ధరఖాస్తులు చేసుకోవటానికి చివరి తేది కావటంతో మీసేవ నిరా ్వహకులు గృహాలక్ష్మి దరఖాస్తు దారులను నిలువు దోపిడీ చేస్తున్నారు. గృహాలక్ష్మి పథకానికి ఈనెల 8నుండి 10వ తేదీ వరకు ధరఖాస్తులు చేసుకోవవటానికి ఆఖరు తేదిగా ప్రభుత్వం ప్రకటించగా ఈ పథకానికి ధరఖాస్తు చేసుకోవటానికి వేలాది మంది ఒక్కసారిగా మీసేవ కేంద్రాలకు చేరుకోవటంతో కేంద్రాల నిరా ్వ:హకులు ధరఖాస్తు దారుల నుండి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారు. ఈ పథకానికి ధరఖాస్తు చేసుకునే వారు కుల సర్టిఫికేట్ ఆదాయం సరి ్టఫికేట్ లేకున్నా కేవలం ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు ద్వార ధరఖాస్తులు చేసుకోవాలని అధికారులు స్పష్టంగా చెపుతున్నను మీసేవ నిర్వాహుకుల మాత్రం ఆదాయ సర్టిఫికేట్, కుల సరి ్టఫికేట్ తప్పనిసరిగా ఉండాలని వారి వాద్ద నుండి డబ్బులు వసూలు చేస్తున్నారు. మంథని పట్టణంలోని మీసేవ నిర్వాహకులు సిండికేట్‌గా మారి ధరఖాస్తు చేసుకునే ప్రతి ఒక్కరివద్ద వందల్లో డబ్బులు వసూలు చేస్తున్నారు. గృహాలక్ష్మి పథకం కోసం ధరఖాస్తు చేసుకునే పేద



మహిళలు మీసేవ నిర్వాహకులు చెప్పినట్లుగా డబ్బులు చెల్లించుకుంటున్నారు. గృహాలక్ష్మి పథకం కోసం ధరఖాస్తు చేసుకునేవారు కేవలం ధరఖాస్తు ఫారంతో పాటు వారి ఆధార్‌కార్డు, రేషన్‌కార్డును జతపరుస్తే సరిపోతుందని ఇంటి ఖాళీస్థలానికి సంబంధించిన పేపర్లు కాని ఆదాయ, కుల సర్టిఫికేట్లు అందుబాటులో ఉంటే వాటిని జతపర్చాలి కాని తప్పనిసరి కాదని ఎంపిడివో రమేశ్, డిప్యూటీ తాహసీల్దార్ గిరి తెలిపారు. దరఖాస్తు చేసుకున్న తరువాత అధికారులు విచారణ కోసం వచ్చిన సమయంలో వారు అడిగిన పత్రాలు చూపిస్తే సరిపోతుందన్నారు. మండంలోని గ్రామాల ప్రజలు మండల పరిషత్తు కార్యాలయంలో గాని తాహసీల్దార్ కార్యాలయంలో కాని గృహాలక్ష్మి ధరఖాస్తులు అందించాలని

# రోడ్డు ప్రమాదాల విషయంలో యువత జాగ్రత్తగా ఉండాలి

మంథని - ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదాల విషయంలో మండలంలోని యువత జాగ్రత్తగా ఉండాలని ద్విచక్రవాహనాలు నడిపించే వారు పూర్తిగా రోడ్డు భద్రత నిభంధనలు పాటించాలని హెల్మెట్ తప్పనిసరిగా ఉండాలని మంథని ఎస్సై కిరణ్‌కుమార్ అన్నారు. బుధవారం ఆయన ' ప్రభాతవార్త'తో మాట్లాడారు. మండలంలో శాంతిభద్రతల విషయంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని యువత అసాంఘీక కార్యాక్రమాలకు దూరంగా ఉండాలన్నారు. ఆపద సమయంలో ప్రతి ఒక్కరు పోలీసుల సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పోలీసుల సహాయం కోరే వారు నేరుగా పోలీసుస్టేషన్‌కు వచ్చి వారి సమస్యలు వివరించాలన్నారు. అదేవిధంగా మంథని ప్రాంతంలో ఇసుకల లారీలు ఎక్కువగా తిరుగుతుండటంతో మంథని నుండి కాటారం, పెద్దపల్లి రహాదారిపైన వెళ్లే ద్విచక్ర వాహనదారులు జాగ్రత్తగా వెళ్లాలని రాత్రి సమయంలో మరింత జాగ్రత్తగా ఉండాలన్నారు. చిన ్న పొరపాటుతో ప్రమాదంలో ప్రాణాలు కోల్పొయిన వారు అనేక మంది ఉన్నారని ప్రాణాలు కోల్పొయిన వారి కుటుంబాల పరిస్తితిని చూడాలన్నారు. అదేవిధంగా ప్రధాన రహాదారుల వెంబడి తెల్లవారుజామున వాకింగ్ చేయవద్దని ఆయన సూచించారు. ప్రధాన రహాదారుల వెంట తెల్లవారుజామున వాహనాలు స్పీడ్‌గా వెలుతుంటాయని డ్రైవర్లు నిద్రమత్తులో ఉంటారని అందుచేత గ్రౌండ్‌లో కాని వాహనాలు వెళ్లని ప్రాంతాల్లో ప్రజలు వాకింగ్ చేసుకోవాలని ఆయన సూచించారు. ఇటీవల ఎక్లాస్‌పూర్ గుట్ట వద్ద ఇదే తరహాలో రోడ్డు ప్రమాదం జరిగిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.



# గృహాలక్ష్మి పథకానికి పట్టాభూములతో సబంధం లేకుండా ఇవ్వాలి

## సబంధం లేకుండా ఇవ్వాలి

## - ధరఖాస్తు గడువు తేదిని పొడగించాలి

మంథని - ప్రభాతవార్త

గృహాలక్ష్మి పథకానికి ధరఖాస్తు చేసుకునేవారికి పట్టాభూములతో సంబంధం లేకుండా అందరికి ఇంటి నిర్మాణానికి రూ.3లక్షలు ప్రభుత్వం కేటాయించాలని అదేవిధంగా ధరఖాస్తు గడువును పెంచాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం మంథని పట్టణంలోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహాలక్ష్మి పథకం గడవును కేవలం నాలుగు రోజులు మాత్రమే ఇవ్వటంతో పూర్తిస్థాయిలో ధరఖాస్తు చేసుకోలేక పోతున్నారని ఈ గడువును మరికొద్దిరోజుల పాటు పొడగించాలని ఆయన ప్రభుత్వాని ్న డిమాండ్ చేశారు. మంథని నియోజకవర్గంలో 70నుండి 80శాతం నిరుపేదల భూములు ఆబాది భూములు, ఇందిరమ్మ ఇనాం భూములు, ఆసైన్డు భూములతో పాటు కంఠం భూములు ఎక్కువగా ఉన్నాయని ఆయన అన్నారు. ప్రభుత ్వం గృహాలక్ష్మి పథకానికి నిర్దేశించిన మార్గదర్శకాలతో



సంబంధం లేకుండా నియోజకవర్గంలో పట్టాలతో సంబంధం లేకుండా గ్రామీణస్థాయిలో క్షేత్రస్థాయి సర్వే నిర్వహించి నిజమైన నిరుపేదలను గృహాలక్ష్మి పథకానికి పారదర్శకంగా ఎంపిక చేయాలని బిజెపి పక్షాన ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పోతరవేణ క్రాంతికుమార్, అసెంబ్లీ కోకన్వీనర్ నాంపల్లి రమేష్, మండల అద్యక్షుడు రాజేందర్, పట్టణ అధ్యక్షుడు బూడిద తిరుపతి, మండల ఇంఛార్జీ తోట మధూకర్, నాయకులు కొండపాక సత్యప్రకాశ్, కోరబోయిన మల్లికార్జున్, బూడిద రాజు, రేపాక శంకర్, ఎడ్ల సాగర్, దాసరి శ్రవణ్, ఆర్ల సదానందం తదితరులు పాల్గొన్నారు.

# గృహాలక్ష్మి ధరఖాస్తు గడువును పొడగించాలి

మంథని రూరల్ - ప్రభాతవార్త

ప్రభుత్వం అమలు చేస్తున్న గృహాలక్ష్మి పథకానికి ధరఖాస్తు గడవులు ఈనెల 10తో ముగుస్తుందని దీనిని మరికొన్ని రోజులు పొడగించాలని డిమాండ్ చేస్తూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం మీసేవ కేంద్రం వద్ద లబ్దిదారులతో జిల్లా కార్యాదర్శి బూడిద గణేష్ ఆందోళన చేశారు. గృహాలక్ష్మి పథకానికి కేవలం నాలుగు రోజలు పాటు ధరఖాస్తులకు గడువు పెట్టడంతో చాలామంది నిరుపేదలు ధరఖాస్తులు చేసుకోలేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు.అదేవిధంగా ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి రూ.3లక్షలు కాకుండా రూ.5లక్షలు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. లబ్దిదారులకు ఆదాయం, కుల సర్టిఫికేట్లు తప్పనిసరి అని చెప్పటంతో మీసేవ కార్యాలయాల చుట్టు తిరుగుతున్నారని వీరి వద్దనుండి మీసేవ నిర్వాహకులు అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. గ్రామీణ ప్రాంతంలో చాలా మందికి ఇండ్ల స్థలాలకు పట్టాలు లేవని దరఖాస్తు చేసుకున్న వారందరికి ఈ పథకం వర్తింప చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా కుటుంబంలో ఏఒక్కరిపైన పట్టా ఉన్నా వారికి గృహాలక్షి ్మ పథకం వర్తింప చేయయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బాపు రవితో పాటు ధరఖాస్తుదారులు పాల్గొన్నారు.



# మంథని వార్త

# ఈనెల 11న గోదావరిఖనికి మంద కృష్ణ మాదిగ రాక

మంథని రూరల్ - ప్రభాతవార్త



ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అద్యక్షుడు మందకృష్ణ మాదిగ ఈనెల 11న గోదావరిఖనిలో ఏర్పాటు చేసేసదస్సుకు హాజరవుతారని ఈ సదస్సులు ఎమ్మార్పిఎస్ కార్యకర్తలందరు విజయవంతం చేయాలని జిల్లా ఇంఛార్జీ కలవాల శరత్, మండల ఇంఛార్జీ మంద రవికుమార్ మాదిగ, మంథని చందు కోరారు. బుధవారం మంథనిలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోదావరిఖనిలో ఏర్పాటు చేసే సదసు ్సకు ప్రతి ఒక్కరు హాజరుకావాలన్నారు. ఈ సందర్భంగా మంథని మండల కమిటీ అధ్యక్షునిగా జనగాం సంతోష్ మాదిగ, ప్రధానకార్యదర్శిగా బూడిద రమేష్ మాదిగ, సలహాదారునిగా కాసిపేట ప్రభాకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# మంథనిలో ఘనంగా యూత్‌కాంగ్రెస్ అవిర్భావ దినోత్సవ వేడుకలు

మంథని - ప్రభాతవార్త



యూత్‌కాం గ్రెస్ 63వ అవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర ్యంలో మంథని పట్టణంలోఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో భారీ కేక్‌ను కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ దేశ రక్షణకోసం ప్రాణాలు కోల్పోయారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం యూత్ కాంగ్రెస్ వెన్నంటి ఉంటుందన్నారు. యూత్‌కాంగ్రెస్ నాయకులు అనేక మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలుగా మంత్రులుగా తీర్చిదిద్దారని అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకరావటానికి యువజన కాంగ్రెస్ పాత్ర చాలాకీలకమన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ జిల్లా అధ్యక్షుడు జెమిని గౌడ్, నియోజకవర్గ ం అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్, మండల అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# విద్యామహోత్సవ వేడుకలకు ఆహ్వానం

మంథని - ప్రభాతవార్త

మంథని ప్రభుత్వ హైస్కూల్ 121 వసంతాల నేపథ్యంలో విద్యార్థి యువత ఆధ్వర్యంలో నిర్వహించే విదాయమహోత్స వ వేడుకలకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్‌రెడ్డిని కార్యక్రమ నిర్వాహకుడు కొండేల మారుతి బుధవారం కలిసి ఆహ్వాన పత్రిక అందించాడు. అక్టోబర్ 29న మంథనిలో నిర్వహించే ఈ విద్యామహోత్స వ కార్యక్రమానికి రాష్ట్ర స్థాయి ప్రముఖులు,మంథని ప్రాంత విద్యాభిమానులు, విభిన్న వర్గాలవారు హాజరవుతున్నారని దీనిలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



# గిరిజనుల అభివృద్ధి సంక్షేమమే బిఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయం

### - బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చల్లా

మంథని - ప్రభాతవార్త

రాష్ట్రంలోని గిరిజనుల అభివృద్ధి సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ నిరంతరం కృషిచేస్తున్నాడని వారి గిరిజనులకు సబంధించిన పోడు భూములకు వారికి పట్టాలు ఇచ్చి రైతు బంధు అందించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కాటారం సింగిల్‌విండో చైర్మన్ చల్లా నారాయణరెడ్డి అన్నారు. బుధవారం అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంథని నియోజకవర్గంలోని మల్హర్ మండలం కొయ్యూర్‌లో ఆయన జెండావిష్కరణ చేసి గిరిపుత్రులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జల్ జంగిల్ జమీన్ అనే నినాదంలో పోరాడిన నాటి ఆదివాసీ ఆత్మగౌరవ పోరాట యోధుడు కు ప్రంబీం ఆశయాలను బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. పోడుభూములకు పట్టాలు పంపిణీలో దేశానికే తెలంగాణ ఆదర్శమన్నారు. గిరిజనులను రైతులుగా మార్చిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. గిరిజనులకు రిజర్వేషన్ 10శాతం పెంచటంతో వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో ఆదివాసులకు




అన్ని మౌళిక వసతులు కల్పించటానికి ప్రభుత్వం కోట్లాదిరూపాయలు కేటాయిస్తుందన్నారు. రాష్ట్రంలో ఉన్న4లక్షల 6వేల 369 ఎకరాలకు గాను 1లక్ష 51వేల 146 ఎకరాల పోడు భూములకు ప్రభుత్వం పట్టాలు అందించిందన్నారు. గిరిజన విద్యాభివృద్ధి కోసం గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తీసుకువచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.

# అయోమయంలో గృహలక్ష్మి పథకం ధరఖాస్తుదారులు

### ధరఖాస్తుల స్వీకరణ పై స్పష్టత లేకున్నప్పటికి సబ్మిట్

చిగురుమామిడి, ప్రభాతవార్త

స్వంత నివాసం లేని నిరుపేదల కోసం ప్రభుత్వం గృహలక్ష్మి పథకం ద్వారా మూడు విడతల్లో 3లక్షల రూపాయల ఆర్థిక సాయాన్ని నిబంధనల మేరకు అందించాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. అయితే ఈ సమాచారం ఆధారంగా సోషల్ మీడియాలో గృహలక్ష్మి ధరఖాస్తు చేసుకోవటానికి చివరి తేదీ ఆగస్టు 10 అంటూ తెలియడంతో అభ్యర్థులు మీసేవలకు, తహశీల్దార్ కార్యాలయానికి పరుగులు పెడుతున్నారు. ఇట్టి విషయంపై స్పష్టత కోసం ప్రభాతవార్త ఎంపిడీఓను వివరణ కోరగా ఇట్టి పథకానికి ధరఖాస్తు చేసుకోవటానికి ప్రభుత్వం నేటి వరకు కూడా ఎటువంటి మార్గదర్శకాలు జారీ చేయలేదని, పథకానికి సంబంధించిన పూర్తి వివరాలు తమకు గానీ, తమ శాఖకు గానీ తెలియవని చిగురుమామిడి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం నర్సయ్య అంటున్నారు. దీనిపై స్పష్టత రావాల్సి ఉన్నప్పటికి ధరఖాస్తు దారులు మాత్రం తమ ధరఖాస్తులను



మంగళవారం రోజు నుండి మండల పరిషత్ కార్యాలయంలో కొంత మంది సబ్మిట్ చేసినట్లు సమాచారం. కేవలం రెండు రోజుల్లో చివరి తేది అని సోషల్ మీడియాలో వచ్చిన విషయంపై అభ్యర్థుల్లో ఆందోళన నెలకొంది. కనీసం గురువారం రోజు నాటికైనా ధరఖాస్తుల స్వీకరణ కొరకు ప్రభుత్వం మండలాలకు గృహలక్ష్మి పథకం కొరకు తగిన మార్గదర్శకాలు జారి చేస్తుందా వేచి చూడాలి.

# మండలంలో కొనసాగుతున్న ఉపసర్పంచ్‌ల అవిశ్వాస తీర్మాణాలు

### గతంలో ముదిమాణిక్యం, నేడో రేపో రేకొండ గ్రామంలో కూడా

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండలంలో ఉపసర్పంచ్‌ల అవిశ్వస తీర్మాణాల పర్వం కొనసాగుతుంది. అయిదేళ్లపాటు అధికారంలో ఉండాల్సిన ప్రజాప్రతినిధులు వివిధ కారణాలతో అవిశ్వాస తీర్మాణ సెగకు బలి అవుతున్నారు. ఉపసర్పంచ్‌ల అవిశ్వాసంతో మాత్రమే సరిపెట్టనున్నారా? ఇతర ప్రజాప్రతినిధులకు కూడా జలక్ ఇవ్వనున్నారా అంటే చెప్పలేం అనే మాటలు కూడా వినిపిస్తున్నాయని. ఎన్నో అభివృద్ధి పనులు చేసి చూపించాలని గంపెడాశతో గెలుపొందిన వారి పదవీ కాలం ముగియక ముందే అర్ధాంతంగా పదవీ కోల్పోయే సమయం సమీపిస్తుండటంతో ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే ముదిమాణిక్యం గ్రామంలో ఉపసర్పంచ్ అవిశ్వాసం జరిగిన విషయం తెలిసిందే. అయితే తాజాగా రేకొండ గ్రామ ఉపసర్పంచ్‌పై అవిశ్వాసం నెగ్గిన నేపథ్యంలో ఆగస్ట్ 11వ తేదీన ? నూతన ఉపసర్పంచ్ ఎన్నిక జరగనున్నట్లు సమాచారం. ఇప్పటి వరకు ఈ రెండు గ్రామాల్లో మాత్రమే నూతన ఉపసర్పంచ్‌లు అధికారం చేపట్టబోతున్నట్లు, భవిష్యత్‌లో ఇంకో మూడు గ్రామాల్లో కూడా అవిశ్వాసం పెట్టబోతున్నట్లు జోరుగా గుసు గుసలు వినిపిస్తున్నాయి. చూడాలి మరి ఏఏ గ్రామాల్లో ఏం జరుగుతుందో.

# కలగానే మారిన యావర్‌రోడ్డు విస్తరణ

### ఏండ్లు గడుస్తున్న నేరవేరని ఎమ్మెల్యే హామీ

### ఎంఎస్‌పి జిల్లా కన్వీనర్ దుమాల గంగారాం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

ఎందరో ప్రాణాలను బలిగొన్న యావర్‌రోడ్డు విస్తరణపై ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ హామీ ఇచ్చి ఏండ్లు గడుస్తున్నా కలగానే రోడ్డు విస్తరణ మిగిలిందని మహజన్ సోషలిస్టు పార్టీ జగిత్యాల జిల్లా కన్వీనర్ దుమాల గంగారాం అన్నారు. బుధవారం జగిత్యాల ప్రెస్‌క్లబ్‌లో విడుదల చేసిన ప్రకటనలో గంగారాం పేర్కొన్నారు. 2018 ఎన్నికల సమయంలో పట్టణంలోని యావర్‌రోడ్డును విస్తరణ చేపడతామని హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన హామీని అమలుచేయడంలో ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్ విఫలమయ్యారని, కేవలం ప్రభుత్వ స్థలాలను మాత్రమే వెనుకకు జరిపి యావర్‌రోడ్డు విస్తరణకు విస్మరించారన్నారు. జగిత్యాల పట్టణాన్ని నేనే అభివృద్ధి చేశానని గొప్పలు చెప్పుకోవడం ఎమ్మెల్యే సంజయ్ మానుకోవాలని కోరారు. జగిత్యాల మున్సిపల్‌పై బిఆర్ఎస్ అధికారంలో ఉన్నా ఎవరు యావర్ రోడ్డు విస్తరణను చేపట్టగా పోవడాన్ని తీవ్రంగా




వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి రెండు నెలల్లోగా యావర్‌రోడ్డు విస్తరణను పూర్తిచేయాలని దుమాల గంగారాం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి సతీష్‌మాదిగ, ఎమ్మెస్పీ జిల్లా కో కన్వీనర్ సురుగు శ్రీనివాస్, జగన్, ఎమ్మార్పిఎస్ జగిత్యాల జిల్లా కన్వీనర్ నక్క సతీష్‌మాదిగ, జగిత్యాల ఎంఎస్పీ డివిజన్ కన్వీనర్ బోనగిరి కిషన్, మాదిగ ఎంఎస్పీ జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జీ బొల్లె అనిల్‌మాదిగ, ఎమ్మార్పిఎస్ మాజీ యువసేన ఇంచార్జీ మాదిగ, బాలె అ ంజన్న, మాదిగ ఎంఎస్పీ మండల ఇంచార్జీ తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త

# మహిళ సమాఖ్యలు ఆర్థిక సేవలతో పాటు సామాజిక సేవలు అందించాలి

జగిత్యాల,ప్రభాతవార్త :



మండల సమాఖ్యలు,గ్రామ సమాఖ్యలు ఆయా స్వశక్తి సంఘాలకు ఆర్థిక సేవలతో పాటు సామాజిక సేవలు అందించాలని తద్వారా మహిళలకు అన్ని రకాల సేవలు అందించిన వారౌతతారని జిల్లా టీసెర్ప్ అదనపు ప్రాజెక్టు సంచాలకులు శ్రీకాంత్ సుధీర్ అన్నారు. జగిత్యాల మండల సెర్ప్ కార్యాలయంలో జగిత్యాల రూరల్, అర్బన్ మండలాల మండల సమాఖ్యల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గ్రామ సమాఖ్యలు, మండల సమాఖ్యకు మహా సభలు ఏర్పాటు చేసి ఆ ఆర్థిక సంవత్సరంలో జరిగిన లావాదేవీలు, కార్యక్రమాల వివరాలు సభ్యులకు తెలియజేయాలని అలాగే ప్రతి మూడు సంవత్సరాల కొకసారి నూతన పాలకవర్గం సభ్యులను సభ్యులు ఎన్నుకోవాలని లేదా ఎవరైనా పాలకవర్గ సభ్యురాళ్లకు తర్వాతి సంవత్సరానికి ఆశక్తి లేకపోతే కొత్తవారిని సభ్యులు ఎన్నుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా గ్రామ సమాఖ్య అసిస్టెంట్ లకు రెండు రకాల రిజిస్టర్ లను విఓఏలకు అందజేయడం జరిగింది. ప్రధాన కార్యదర్శిగా గోపాల్‌రావుపేట్ గ్రామం ఎ. జమున ,సహాయ కార్యదర్శిగా పెర్కపెల్లి గ్రామం వి. లత, కోశాధికారిగా పి. సుమలతలు సభ్యులు ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికైన రెండు మండలాల పాలకవర్గ సభ్యులకు ఏపిఎం, డిపియంలు అభినందించడం జరిగింది. డిపియంలు వెంకటేష్, మానిక్ ఒడ్డి, ఎ పియం వి. గంగాధర్, సిసిలు ౧ ం ధర్, విద్యాసాగర్, సిబ్బంది అన్ని గ్రామాల గ్రామ సమాఖ్య అధ్యక్షురాళ్లు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ఆర్డీవోకు వినతి

### చేసిన కార్మిక సంఘాల జెఎసి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



దేశంలోని ప్రభుత్వ రంగంలోని అసంఘటిత రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కేంద్రం ఆ దిశగా కృషి చేయాలని కేంద్ర కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ కోరారు. బుధవారం దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల జెఏసి పిలుపు మేరకు 9,10 తేదిలలో డిమాండ్ల పరిష్కారంలో భాగంగా జగిత్యాల ఆర్డీవోకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా జగిత్యాల కార్మిక సంఘాల జెఏసి నాయకులు మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడులు, రాష్ట్ర ప్రభుత్వ జీవో 5 కనీస వేతనాలు అమలు చేయాలని, రైతులకు కనీస మద్దతు ధర, ఎంపి యాక్ట్ 2019, విద్యుత్ బిల్లు 2022తో పాటు మరో 11 అంశాలను ప్రస్తావిస్తూ కార్మిక సంఘాల జెఏసి నాయకులు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ డిమాండ్లను పరిష్కరించాలని లేకుంటే ఆందోళనలను ఉధృతం చేస్తామని జెఏసి నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమం మునుగురి హన్మంత్ ఆధ్వర్యంలో జరుగగా ఇందులో ఏఐటియుసి నాయకులు ముక్రం, మాడిశెట్టి కిరణ్, కోరుకంటి శ్రీనివాస్, ధర్మయ్య, సతీష్, శ్రీనివాస్, తిరుపతి, ధర్మయ్య, తోపాటు పలువురు జెఏసి నాయకులు ఉన్నారు.

# నాణ్యతకు నీళ్లు

మొదటిపేజీ తరువాయి..





నాణ్యత ప్రమాణాలు నీళ్ల వదలడం పై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆరోగ్య ఉప కేంద్రానికి పక్కా నిర్మాణం కోసం రూ.24 లక్షల నిధులు మంజూరు చేయగా, పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ మాత్రం నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదు. పనులను పర్యవేక్షించాల్సిన ఇంజనీరింగ్ అధికారులు మాత్రం అటు వైపు కన్నెత్తి చూడడం లేదు. దీంతో కాంట్రాక్టర్ పనులను ఇష్టారాజ్యంగా చేపడుతున్నారు. నిబంధనల ప్రకారం కాంట్రాక్టర్‌కు వాటర్ కోసం నిధులను వెచ్చించగా, సదరు కాంట్రాక్టర్ మాత్రం ఉప కేంద్రం ముందు ఉన్న పంచాయతీ మంచినీటి బావి నుంచి నీళ్లను చౌర్యం చేస్తున్నాడు. కాగా దళిత కాలనీకి సరిపడ నీళ్లు లేకుండా ఇబ్బంది పడుతుండగా, అందులోంచి మోటర్ పెట్టి ఉప కేంద్రానికి అక్రమంగా నీళ్లతో పనులను చేపడుతున్నాడు. ఈవిషయమై పంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడం పై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాగడానికి నీళ్లు సరఫరా చేయని అధికారులు మాత్రం, కాంట్రాక్టర్ ఉప కేంద్రం నిర్మాణానికి మాత్రం రోజంతా నీటిని అందించడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఉప కేంద్రం నిర్మాణంలో నాణ్యత లేని ఇటుకను వినియోగించిన, ఇసుక సైతం నల్ల రంగు ఉన్న దానితో నిర్మాణం పనులు చేస్తున్నా పంచాయతీ రాజ్ అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా నిర్మాణం పనుల్లో నాణ్యత ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు అక్రమంగా నీటిని చౌర్యం చేస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## ఓపీఎస్ జీపీఎస్ కార్యదర్శుల సర్టిఫికేట్లు పరిశీలన

**గంభీరావుపేట ప్రభాతవార్త:** నాల్గు సంత్సరాలు పూర్తిచేసుకున్న మండలంలోని వివిధ గ్రామపంచాయతీల ఓపీఎస్, జీపీఎస్ కార్యదర్శుల సర్టిఫికేట్లను బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, డీఎస్పీ ఉదయ్‌రెడ్డి జిల్లా పంచాయతీ అధికారి రవీందర్‌తో కలిసి పరిశీలించారు. గంభీరావుపేట మండల పరిషత్ కార్యాలయంలో పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. కార్యదర్శుల పనితీరు వారి సర్టిఫికేట్ల పరిశీలన అనంతరం పది మంది కార్యదర్శులు రెగ్యులర్‌కు అర్హులని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఎస్సై మహేష్, ఈవోపీఆర్డీ రాజశేఖర్‌లతో పాటు వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## నలుగురు తహశీల్దార్‌లకు పోస్టింగ్, ముగ్గురికి స్థాన చలనం

### - జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఇతర జిల్లాల నుంచి బదిలీపై పెద్దపల్లి జిల్లాకు కేటాయించిన నలుగురు తహశీల్దార్లకు పోస్టింగ్ ఇస్తూ, అలాగే జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ముగ్గురు తహశీల్దార్‌లను పరిపాలన దృష్టిలో ఉంచుకొని బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాకు కేటాయించిన నలుగురు తహశీల్దార్లకు పోస్టింగ్ ఇస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి వచ్చిన బి.మధుసూదన్ రెడ్డికి సుల్తానాబాద్ తహశీల్దార్‌గా, సుల్తానాబాద్ తహశీల్దార్ విధులు నిర్వహిస్తున్న ఎ.రజితను ధర్మారం తహశీల్దార్‌గా బదిలీ చేశారు. మంచిర్యాల జిల్లా నుంచి వచ్చిన వి.మోహన్ రెడ్డికి కమాన్‌పూర్ తహశీల్దార్‌గా, బి.రామచందర్‌కు రామగిరి తహశీల్దార్‌గా నియమించగా, రామగిరి తహశీల్దార్‌గా పని చేస్తున్న ఎం.వాసంతిని పెద్దపల్లి ఆర్డీఓ కార్యాలయ పరిపాలన అధికారిగా బదిలీ చేశారు. హనుమకొండ జిల్లా నుంచి వచ్చిన బి.రాజేశ్వరీని ముత్తారం తహశీల్దార్‌గా నియమించి, ధర్మారం తహశీల్దార్‌గా నియమించిన జాహెద్ పాషాను శ్రీరాంపూర్ తహశీల్దార్‌గా బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.




## రెండు పడకల గదుల గృహ నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలి

### - అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రెండు పడక గదుల గృహ నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్ కాంట్రాక్టర్‌లను, సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్ ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్‌లతో రెండు పడకల గదుల నిర్మాణాల పనుల పురోగతిపై సమీక్షించారు. లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయింపు చేయాల్సి ఉన్నందున వెంటనే మిగిలి ఉన్న పనులను పూర్తి చేయాలని, కాంట్రాక్టర్‌లకు బిల్లుల చెల్లింపు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో రెండు పడక గదుల నోడల్ అధికారి, ఈఈ, పిఆర్, సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.



## జిల్లా కురుమ సంఘం విద్యార్థి వసతి గృహం ప్రారంభోత్సవానికి మంత్రికి ఆహ్వానం

### - మంత్రిని కలిసిన జిల్లా కురుమ సంఘం నాయకులు



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ కరీంనగర్ జిల్లా కురుమ సంఘం విద్యార్థి వసతి భవనాన్ని ఆదివారం ప్రారంభించనున్నారు. బుధవారం జిల్లా కురుమ సంఘం నాయకులు మంత్రి గంగులను కలిసి ఆహ్వాన పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు మీస బీరయ్య, కురుమ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అయిలయ్య, కురుమ రాష్ట్ర కార్యదర్శి ఎల్కపెల్లి లచ్చయ్య, కురుమ దయ్యాల మల్లయ్య, కురుమ అడ్వకేట్ జిల్లా సలహాదారులు చెట్కూరి రాములు, జిల్లా ఉపాధ్యక్షులు యేగుర్ల అశోక్, కురుమ జిల్లా కార్యవర్గ సభ్యులు పెద్ది ధర్మయ్య, పోలె గట్టయ్య, మేకల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిఈఐఆర్ అప్లికేషన్ ద్వారా 123 ఫోన్‌ల రికవరీ

### - జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** రాజన్న సిరిసిల్ల జిల్లాలో మొబైల్ ఫోన్ చోరీకి గురైన సిఈఐఆర్ అప్లికేషన్ ద్వారా 123 ఫోన్‌లను జిల్లా పోలీస్ అధికారులు రికవరీ చేయడం జరిగిందని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అన్నారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో రికవరీ ఫోన్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ మొబైల్ ఫోన్ పోయిన చోరికి గురియిన పోర్టల్ నందు ఫిర్యాదు చేయడంతో పోగోట్టుకున్న ఫోన్ త్వరిగతిన రికవరి చేయడం జరుగతుందని అన్నారు. అఫికేషనన ద్వారా 567 ఫిర్యాదులు నమోదు కాగా 146 ఫోన్లు గురించి వాటిలో 123 ఫోన్లు రికవరీ చేయడం జరిగిందని అన్నారు. మొబైల్ ఫోన్ పోయిన వారు వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయాలని అన్నారు. ఫోన్ రికవరి చేసి బాధితుడికి ఎస్పి అందజేశారు.

## కలెక్టర్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లాకు నూతనంగా వచ్చిన కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌ను, అదనపు కలెక్టర్ జివి శ్యామ్ లాల్‌ను, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు జల్ద అరుణ శ్రీని బుధవారం పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణా రావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పూలబొకే అందజేసి అభినందనలు తెలిపారు. పెద్దపల్లి జిల్లా ప్రజల సమస్యలపై ఈ సందర్భంగా వారికి వివరించారు. వారి వెంట నాయకులు, కౌన్సెలర్లు మినుపాల ప్రకాష్ రావు, నూగిళ్ల మల్లయ్య, గోపగాని సారయ్య గౌడ్, భూషణవేణి సురేష్ గౌడ్ తదితరులున్నారు.

## భూసేకరణ విభాగం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా గూడూరి శ్రీనివాస్‌రావు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** భూసేకరణ విభాగం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా గూడూరి శ్రీనివాసరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భూసేకరణ విభాగం జగిత్యాల జిల్లా గూడూరి శ్రీనివాస్‌రావు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషకు విధులకు జైనింగ్ రిపోర్ట్ ఇవ్వడం జరిగింది.

